

"జలుబును పోగొట్టుటకు నేను విక్స్ వేపొరబ్‌ను నమ్ముకొంటాను"

" ఈమధ్య మా అబ్బాయికి ఎక్కువ జలుబు చేసి సులువుగా ఊపిరితీసుకోలేక పోయేవాడు. నేను వానికి ఎన్నో రకాల మందులను వాడేను. కాని వాటివలన ఏమీ తగ్గలేదు. అప్పుడు విదేశాలనుండి తిరిగి వచ్చిన మా డాక్టరుగారి చిన్న అబ్బాయి గోపాలం విక్స్ వేపొరబ్ సీసాను యిచ్చి నన్ను వాడమన్నాడు. [illegible] అతను మా యింట్లోకి వచ్చి దానిని మా అబ్బాయి ముక్కుమీద, గొంతుక మీద, ఛాతీమీద ఎలా రుద్దాలో కూడ చెప్పేడు. మర్నాడు ఉదయానికి మా అబ్బాయి జలుబు పూర్తిగా పోయి, హాయిగా ఊపిరి పీల్చు కొంటూ లేచేడు.

ఆ అనుభవము తరువాత, జలుబును పోగొట్టుటకు విక్స్ వేపొరబ్ మహా మంచి మందని నేను నమ్ము కొంటున్నాను. నేను ఎల్లప్పుడూ ఒక విక్స్ వేపొరబ్ సీసాను అందుబాటులో ఉంచుకొంటాను."



5 గ్రాముల ఆకుపచ్చని డబ్బీలలో కూడ లభిస్తోంది.

వాడుటకు సూచనలు: విక్స్ వేపొరబ్‌ను వాడు పడుకోబోయేముందు రుద్దండి.



దానిని వాని ముక్కుమీద, రెండు వైపులా రుద్దండి

...వాని గొంతుక మీద, ఛాతీమీద రుద్దండి

...వాని వీపు అంతటి మీద రుద్దండి. కంబళీ కప్పి పడుకోబెట్టండి

"జలుబును పోగొట్టుటకు మీరూ విక్స్ వేపొరబ్‌ను నమ్ముకోండి"

తొలిమాట

సంక్రాంతి పాటల పోటీ విజేతలు 9వ పేజీలో కనిపిస్తారు.

ఈ పోటీ విజయవంతం కావటానికి మాతో సహకరించిన నిర్ణేతలకు, పాఠకులకు, నెగ్గిన విజేతలకు మా శుభాకాంక్షలు.

★


అందచందాలు ఐశ్వర్యం హోదా, తెలివితేటలు ఒకేచోట సమకూరటం అరుదు. అలా అన్నీ వున్న అదృష్టవంతుల్ని చూసి 'వాళ్ళకేం. వడ్డించిన విస్తరిలాంటి జీవితం' అనుకుంటాం. కాని అలాంటి అదృష్టవంతులు అందరికీ జీవితంలో సంపూర్ణత ఉంటుందని చెప్పగలమా? (37వ పేజీ)

★

రేవు - రేవుని కల్పుకుని ప్రవహిస్తున్న జీవనాదానికి రేవు రాగానే విస్మయమనిపిస్తుంది. కారణం? (65వ పేజీ)

★

ఐతుక్కు జీనుకో పదాలు అవ్యాకాలు కాల సమాజం కివెరిగి వాళ్ళట్లు పెద పెరిగి యిచ్చి పుచ్చుకోవటాలు ప్రారంభించాలి. అలా కాకపోతే సహజీవనం? (75వ పేజీ)



కొత్త టైరా?
లేక టివియస్ రిట్రేడ్ చేసినదా?

యజమానికి మాత్రమే తెలుసు.

ప్రతిభావంతులయిన కారు యజమానిగా మీరు, రిట్రేడింగ్‌ద్వారా మీ టైర్లను సాధ్యమయినంత సంపూర్ణంగా వినియోగించుకోవాలని అనుకొంటారు. కాని, రిట్రేడ్ చేయబడినదిలా కనుపించే టైరును వినియోగించుకోవాలని మీరు భావించరుగదా!

టివియస్ రిట్రేడులు కొత్తవిలా కనిపిస్తాయి. కొత్తవిలా పనిచేస్తాయికూడా. అది రిట్రేడ్ చేయబడినట్లు మీ పక్కరికే తెలుస్తుంది, ఎంతటి పొదుపు! ఒక కొత్త టైరు వెలకు మీరు మూడు టైర్లను రిట్రేడ్ చేయించుకోవచ్చును.

నిస్సందేహంగా నమ్మండి - టి.వి.యస్

TVS

ఇండియాలోకెల్లా విస్తృతమైన రిట్రేడర్లు.

సుందరం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

(టి.వి.యస్. కంపెనీ గ్రూపుల్లో ఒకటి)


బెంగుళూరు-కోయంబత్తూరు-మదరాసు-పుదుక్కోట్టై-సికిందరాబాదు-తిరునల్వేలి-[illegible]

సుచిత్ర మాసపత్రిక
మాచవరం, విజయవాడ-4.
విడిప్రతి వెల: 1 రూపాయి
ఏడాది చందా: 2 రూపాయిలు
సంపుటి 7 ఫిబ్రవరి 1969 సంచిక 2

మేనేజింగ్ ఎడిటర్ వి. వి. రాఘవయ్య

Edited and Published by V. V. Raghavaiah
and Printed by him at Jyothi Printers,
Machavaram. Vijayawada-4.

దిట్టమైనది...
ఖచ్చితమైన —
నిర్మాణము...
విశిష్టమైన రచన



హెర్క్యులిస్

మీ కొరకే నిర్మించబడింది

హెర్క్యులిస్ 135 దేశాలలో ప్రసిద్ధిగా అభిలషించేది. భారతదేశంలో ఎక్కువగా అమ్ముడు పోయేదికూడా ప్రపంచంలో పెద్ద సైకిల్ తయారీదారులైన ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, యు.కె.వారి నూతన సాంకేతిక విజ్ఞాన కౌశల్యాన్ని వినియోగించి సౌత్ ఈస్ట్ ఏషియాలో అతి ఖచ్చితంగా నిర్మింపబడింది.

సైకిల్ మీద పెట్టుబడి ఎంతో అమూల్యమైనది. హెర్క్యులిస్‌ను వాడండి. మీరిచ్చే సరసమైన వెలకు ఇది అమోఘమైన సైకిలు.

TI హెర్క్యులిస్

— సైకిల్‌కంటే జీవితకాలపు నేస్తము

ఇండియాలో తయారీ: టి.ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూర్ — మదరాసు 53
ప్రొప్రైటర్లు: ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మదరాసు 1

TIC/H/4032

"జ్యోతి" సంక్రాంతి

పాటల పోటీ - బహుమతి విజేతలు

1.	శ్రీ వి వి. స్వామి	కరీంనగర్
2	శ్రీ మువర్ల వెంకట రామారావు	హైద్రాబాద్ 4
3	కుమారి వి. లక్ష్మి	శ్రీకాకుళం
4.	శ్రీ బి. నాగేశ్వరరావు	విజయవాడ 8
5.	కుమారి కె. సంధ్యారాణి	విశాఖపట్నం
6.	శ్రీ ఎమ్. సాయిప్రకాష్	అనంతపూర్ 3
7	కుమారి జి. కె. శకుంతలాదేవి	విజయవాడ 2
8	కుమారి వి భానుమతి	గుంటూరు
9	శ్రీ ఎన్. కె. జి. శంకర్	నెల్లూరు
10.	శ్రీ ఇ. టి. రామ రావు	కావలి
11.	శ్రీ ఎమ్. నటరాజన్	తిరుపతి
12.	శ్రీ పి. వెంకటరత్నం	కాలికట్

ద్విగుణీకృతోత్సాహంతో పాల్గొని పోటీని జయప్రదం గావించిన వారందరికీ 'జ్యోతి' శుభాకాంక్షలు. గెలుపొందిన వారికి ఫిబ్రవరి నెల ఆఖరులోగా బహుమతి రికార్డులు అందగలవు. పోటీదారులలో విద్యార్థినీ విద్యార్థులు, ఇంజనీర్లు, భాషాభిజ్ఞులు ఉండటం ఒక విశేషం. అందరి పత్రాలూ ఆయా చిత్ర నిర్మాతలకు అందజేయబడినవి.

ఒకే వ్యక్తి యిద్దరు ముగ్గురు పేర్లతో పంపడం అనవసరం. ఒక్కొక్కరు యెన్ని మార్లైనా పాల్గొనవచ్చు. ఎంతో సులభమైన నిబంధనల్ని పాటించక కొందరు, అడ్రసులు మరచి కొందరూ గెలుపొందే అవకాశాన్ని జారవిడిచారు.

ఉగాది పోటీలో పాఠకులు ద్విగుణీకృతోత్సాహంతో పాల్గొంటారని ఆశిస్తాం.

సం||


మీ
అందచందాలను
అభివృద్ధి పరచడానికి
Remy
BORATED
TALCUM
POWDER
రెమీ ®
టాల్కం పౌడర్

ఉత్తరాలు

ముందు 'సినిమా పాటల పోటీ' లాంటి ఉత్సాహకరమైన కార్యక్రమాన్ని పెట్టి బహుమూల్యమైన బహుమతులు అందించడం ఎంతో బహుమూల్యమైన నా అభినందనలు స్వీకరించ మనవి. 'జ్యోతి' ద్వారా ఇలాంటి కార్యక్రమాన్ని తలపెట్టింది తెలుగు పత్రికా లోకంలో మీరే ప్రథములని నా అభిప్రాయం.

జనవరి సంచికలో కథలన్నీ "సత్యం వధ", (అ)సంతృప్తి, "ఇన్ కాంగ్రెస్", చైత్రమాసమ్" మొదలైన వివిధ శీర్షికలు అధిక సంతృప్తిని కల్గించాయి.

వి. వి. స్వామి,

కరీంనగర్

జనవరి నెల జ్యోతిలో "ఛద్మవేషి" ఒక మాస్టర్ పీస్ "అఫీసరూ లీవివ్వవూ?" అన్న కథ చాలా హ్యూమరస్‌గా ఉంది. రచయితలకు, ఇలాంటి కథ లందించిన మీకు నా ధన్యవాదాలు.

జి. వి. రమణ,

చందువా (ఒరిస్సా)

1969 జనవరి 'జ్యోతి' సంచికలో ప్రచురించబడిన ఎస్. ఎస్. లాల్ గారి "సత్యం వధ", స్వామి చిత్రానంద "చిత్ర (వి)చిత్రాలు" మంచి హాస్యాన్నందించి వి. "తుక్కరి... రిక్షావాలా" సస్పెన్స్‌తో ఆకర్షించింది. ప్రతి రచయితలకు నా అభినందనలు.

జువ్వాల నరసింహారావు

పాలకొల్లు

జ్యోతి జనవరి సంచికలో ప్రచురించిన ఎం. రామకోటి గారి "ఛద్మవేషి" కథను చదివి ఏమని చెప్పాలో తెలియటంలేదు. మా మూలు చవకబారు కథలు చదివి విసిగి తిన వాళ్ళకి "ఛద్మవేషి" "సహారాలో ఒయాసిస్సు"లా కనబడింది. కథ చాలా గొప్పగా వుంది. రచయిత రామకోటి గార్కి క్రొత్త సంవత్సర శుభాకాంక్షలు. ప్రచురించిన మీకు అభినందనలు.

కె. వి. కె. మూర్తి

సాలూరు

రాజకీయాలు

"అన్నా" అస్తమయం డి. ఎం. కె. భవితవ్యం

ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీలను నెలకొల్పడం తేలికైన పనే. కాని ఆ పార్టీ ప్రణాళికను, కార్యక్రమాలను నిర్దుష్టంగా రూపొందించి ఆచరణలో పెట్టగలగడం, ప్రజా హృదయాలలోకి ఆ పార్టీ చొచ్చుకుపోయేటట్టు చేయగలగడం మాత్రం సాధారణమైన పని కాదు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుంటే యిటీవల అస్తమించిన తమిళనాడు ముఖ్యమంత్రి అన్నాదురై ఎంత ఘటికుడో అవగాహన చేసుకోవచ్చు.

తమిళనాడులో డి. ఎం. కె. పార్టీ వ్యవస్థాపకుడాయనే. ఆ పార్టీని ప్రజలలో వ్యాప్తికి తెచ్చినవాడా యనే. అంతేగాక ఆ పార్టీయొక్క తన ప్రచార ... వ్యాప్తి చేసినందువలనే డి. ఎం. కె. తమిళనాడులో అధికారాన్ని చేపట్టగలిగింది. పైగా ఆయనలో మరొక విశేషమున్నది. కాలమాన పరిస్థితుల బట్టి తన అభిప్రాయాలను, పార్టీ విధానాలను మార్చగలగడమే ఆ విశేషం.

మొదట్లో తమిళనాడు భారత యూనియన్ నుంచి విడిపోవాలన్నది డి. యం. కె. ఆశయాలలో ఒకటి



అ న్నదొరై

గాని తా ... ప. ఖ్య మంత్రి అయ్యాక
రీత పమై క్య అవక్యత తమ అన్నా
సెర్తిం తన సిద్ధాంతాన్ని వివరించు
కొన్నా . ఆయన ప్రతిభకు, దేశ
క్తికి య దొక ఉ హ రణ మా త మే

వా ... సికి యిటీవలి కాలంలో
మితవాదులో అన్నాకు లభించి
ంత పుష్కలంగా ప్రజల ఆదరాభి
మా ... రే రాష్ట్రంలోను
ే వా ... కి ... భి చ దపడం ... తి
ేదో ... దు.

డి. ఎం. కె. భవితవ్యం

ఇ త ... ... శ్య కి ... పేరు
పొంద అన్నాదురై మ ణించడంతో
డి ... ం. కె. పార్టీకి ... రని ... టు
ఏర్పడింది.

అ తే కాదు ఇప్పటి వాతావర
ణా ... ష్టి చూ స్తే డి. ఎం. కె లో
ముసలం తప్పదేమోనన్న అను
మ ... నం తు డా కలుగుతున్న ...

ఇంతవరకు డి ఎం. కె పార్టీ
... మ ... ప్రాధాన్యంలో ను అన్నాదురై
తర్వాత స్థానాన్ని నెడుం జె ... యన్
అ ... మిస్తూ వచ్చారు. అన్నా మర
ణించిన తర్వాత నెడుం జెళియన్
... త్రి ... ని ... రని ... తా అరిం
... పార్టీలో ... ము ... తా
భి ... ప్రాయాల ఫలితంగా ... ఖ్యమ త్రి
పదవి ... కు ... ధి ... డి.
... స్థితిలో యింతవరకు ... రా
ఘాటంగా పురోగమిస్తూ ... చ్చిన
డి ఎం. కె. భవి ష్యం యి ... దు
... ం ... హంలో పడింది ... మా
లెలా వుంటాయో వేచి చూ ... లసి
వుంది.

ఆంధ్ర - తెలంగాణా విభేదాలు

ఈ మధ్య ఆంధ్ర ప్రదేశ్ లో వివ
రీతమైన తుఫాను చెలరేగి యిప్ప
డిప్పుడే ప్ర ... మణగడం ... రంభిం
చింది. అసలీ అలజడులు ... చ్చితంగా
...

త్ర్వాత

తెలంగాణాకు ప్రత్యేక రక్షణలు కల్పించడానికి మొదట నిర్ణయించ బడిన [illegible] గడువు [illegible] తో ఆ గడువును తిరిగి [illegible] స్తరించాలన్న ప్రతిపాదన వచ్చింది. [illegible] ఈ గడువును విస్తరించాలని అఖిల పక్ష [illegible] సమావేశంలో నిర్ణయించ బడింది. అయితే అప్పటికే [illegible] విషయాలలో కొన్ని అనుకూలమైన వున్నవని ఆంధ్ర ప్రాంతం వారు కలవరపడ్డారు. తెలంగాణాలో ఉద్యోగాలు [illegible] ఆంధ్ర ప్రాంతీయులందరను ఇక్కడ నుండి బదిలీ చేయడం వంటి చర్యలు [illegible] తరకరమైనవని ఆంధ్ర ప్రాంతం వారి అభిప్రాయం. పైగా ఆ [illegible] యం లోనే [illegible] తెలంగాణా ఉద్యమం ఒకటి ఏర్పడింది. మొదట విద్యార్థులు ప్రారంభించిన యీ ఉద్యమం [illegible] మారి కొంత [illegible] దోపాలు [illegible] తో తెలంగాణా [illegible] ఆంధ్ర ప్రాంతం వారిపై దౌర్జన్యాలు జరి గాయి. గృహదహనాలు, దోపిడీలు జరిగాయి. దానితో ఆంధ్ర ప్రాంతం లోని వారు కూడా ఆవేశం పట్టలేక ప్రతి ఉద్యమాన్ని ప్రారంభించారు. వారం రోజుల పాటు యిలా తీవ్ర స్థాయిలో మొత్తం రాష్ట్రంలో అలజడులు [illegible] తర్వాత సద్దు మణిగాయి.

ఈ అలజడుల దౌర్జన్యాలకు ఎవరు బాధ్యులన్న విషయం అలా వుంచి రాష్ట్ర సమైక్యం భంగం కాకుండా వుండాలంటే అన్ని వర్గాల ప్రజలలోను సామరస్యాన్ని సాధిం చడం తక్షణ కర్తవ్యం. ఈ విషయం [illegible] ప్రభుత్వం [illegible] మాత్రం [illegible] ఆంధ్రప్రదేశ్ భవిత [illegible] కారణం [illegible]

మధ్యంతర ఎన్నికలు

ఉత్తరప్రదేశ్ [illegible] బీహార్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రా లలో మధ్యంతర ఎన్నికలు ఫిబ్ర వరిలో జరిగాయి

ఈ ఎన్నికలలో కూడా ఒక్క ఉత్తర ప్రదేశ్ లో తప్ప మిగతా రాష్ట్రాలలో కాంగ్రెస్ [illegible] పొందింది. ఉత్తర ప్రదేశ్ లో నైనా పూర్తి మెజారిటీ [illegible] సీటు [illegible] అయినా ఏ [illegible] డెంట్లతో కలుపుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకువచ్చు [illegible] బెంగాల్ లో ఐక్యసంఘటన ప్రభు త్వమే [illegible] కూడా [illegible] సంఘటన [illegible] రావచ్చు

పోతే బీహార్ [illegible] స్థితి మరీ అధ్వాన్నంగా [illegible] ఏ పార్టీ స్థిర ప్రభుత్వాన్ని నెల కొల్పలేదేమోనని యిప్పటి సూచ నలు తెలుపుతున్నవి.

[illegible] ఎన్నికల [illegible] ఫ [illegible] కాంగ్రెసు [illegible] కట్టు చేవు.

సీరియల్

రేపటి మనుష్యులు

శ్రీసుధా



అక్కడ సుందర్రావు చేత అవమానపడి. రౌద్రాకారంతో యింటికి వచ్చి కేశవమూర్తి మీద రెచ్చిపోయాడు.

"నువ్వు చదువు పేర కాకినాడ వెళ్ళకుండా వుండి వుంటే యీ గొడవ రేగేది కాదురా. యీ స్నేహాలూ వుండేవి కావు"

ఆయన అప్పటికే కేశవమూర్తి ఖర్చుపెట్టిన డబ్బును నూటాయిగా లెక్కలు కట్టి అతని భవిష్యత్ మీద వో నిర్ణయానికి వచ్చాడు.

కేశవమూర్తి మాట్లాడలేదు

"చదివింది చాలు బుద్ధిగా యీ వ్యాపారం చూడు. యిక్కడ నేను అయినవాళ్ళెవరో, కాని వారెవరో తెలియక వ్యాపారం చెయ్యడం. అక్కడ నీ ప్రవర్తన మీద నమ్మక లేక - యేమిటి దంతా" అన్నాడు.

'అది కాదు.'

'నువ్వేం చెప్పద్దు.'

'మధ్యస్తంలో తమరు అన్నీ చెయ్యడం యేమిటమ్మా, నే చేసింది అంత చెడ్డదనా' అన్నాడు కేశవమూర్తి తల్లితో.

'నాకేం తెలియదురా' అంది ఆవిడ.

'ఉహూ. నేను చదువుతాను. నువ్వు చెప్పమ్మా' అన్నాడు. తండ్రి కోపం తగ్గినతర్వాత మనసు మార్చుకుంటాడనే వుద్దేశంతో.

'అదేం కుదరదు.'

'అతనికి యేం చెప్పాలో తెలియలేదు. యిలా స్వల్ప విషయాల గురించి తన చదువు ఆగిపోతుందని అనుకోవాల్సి వస్తుందని వూహించలేదు కూడా. కళ్ళ వెంబడి నీరు క[illegible]లాడింది. కొందరిని జీవితం వయిను

కన్నా పెద్దవారిని చేస్తుంది. అనుభవాలు అల్లిక తీవ్రంగా వుంటే, మనిషి యిలాగే మారి పోతాడేమో! యేమయితే అదే అవుతుందని కాకినాడ వెళ్ళడానికి నిశ్చయించుకున్నాడు, కేశవమూర్తి. బయలుదేరుతూంటే తండ్రి అన్నాడు -

"నువ్వక్కడ గొడవలన్నీ వదుల్చుకుని వచ్చెయ్యి. లేకపోతే ఆస్తి పంపకాలు చేసేస్తాను. ఆపైన నీ యిష్టం వచ్చినట్టు చేసుకోవచ్చు." కొడుకు చెప్పే జవాబు విన్పించుకోకుండా లోపలకు వెళ్ళిపోయాడు. ఏం చెయ్యాలో తోచక కేశవమూర్తి అచేతనంగా పిఠాపురం రావడం జరిగింది.

అంతా విన్న శేషులో బయలుదేరేముందు అతనిలో వున్న ఆలజడి తగ్గిన స్థానంలో కేశవమూర్తి చెప్పిన సంఘటనలు పేరుకున్నాయి.

"యిప్పుడేం చేస్తారు?" శేషు అడిగాడు.

"నిజం చెప్పాలంటే దేశాలు పట్టుకుని పోవాలని వుంది. ఆఖరిసారిగా మీకు కన్పించి వెడదామని వచ్చాను."

"ఛా, ఛా, అదేం పని."

జరిగిన కథ

భుజంగరావు, లలితమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. పెద్ద కూతురు అరుంధతికి పెళ్ళయింది. రెండో కూతురు తులసి పెళ్ళి ఒక సమస్య అయింది. ఆమెకు చదువుకోవాలని వుంది. పెళ్ళి చేయాలని తల్లికి వుంది. రెండింటికి డబ్బులేదు. తండ్రి ఆమెను కాలేజీలో చేర్పించాడు, కాని కొడుకు శేషును కూడా కాలేజీలో చేర్పించ వలసిరావడంతో ఆమె చదువు మధ్యలో ఆగిపోయింది. ఆమె పెళ్ళికి డబ్బు కోసం భుజంగరావు విశ్వప్రయత్నాలు చేస్తున్నాడు.

శేషు కాకినాడలో జ శేరాఖరంగారి ఇంట్లో అద్దెకువున్నాడు. కాలేజీలో చదువుకుంటున్న ఆయన కూతురు రాజలక్ష్మితో అతనికి పరిచయం వృద్ధి అవుతుంది.

ఇక చదవండి.



'మరేం చెయ్యను ఇంటిదగ్గర కూర్చోవా.'

'మీ నాన్నగారు కోపంతో అంటే దాన్ని పట్టించుకోవడం దేనికి. మీరు తప్పించకపోతే ఆస్తి యెవరికి యిస్తారు.'

'తప్పించకుండా యెక్కడ వుండను.'

నా రూమ్‌లో వుండండి.'

'మా నాన్నగారు అక్కడికి వస్తారు.'

'నేను చెబుతాను. రాజశేఖరం గారిచేత చెప్పిస్తాను.'

'వద్దు. ఆయన అసలే కోపంతో వున్నారు. మిమ్మల్ని యేమన్నా అనొచ్చు.'

'మనం కాకినాడ వచ్చేశాం' అన్నాడు శేషు మెడికల్ కాలేజీ బిల్డింగ్స్ చూస్తూ.

వాళ్ళిద్దరూ వెళ్ళేసరికి రాజశేఖరంగారి యింట్లో అందరూ నిద్ర పోతున్న గుర్తుగా లైట్లు ఆర్పి

వున్నాయి. శేషు తనకి కేశవమూర్తికి పక్కబట్టలు పరిచి.

"మీరు రెస్ట్ తీసుకోండి. ప్రొద్దున్న ఆలోచిద్దాం."

"సరే" అంటూ కేశవమూర్తి రెండు చేతులూ తల క్రింద పెట్టుకుని పైకి చూస్తూ పడుకున్నాడు.

శేషు లైటార్పి పడుకుంటే చీకటిని చీల్చుకుని దుర్గ కన్పించింది. తను తిరిగి కన్పించకపోతే యేమనుకుని వుంటుందో! రేపు తను వెళ్ళేసరికి వుండకపోవచ్చు. ఒకవేళ వుండడం జరిగితే యేం ప్రశ్నిస్తుందో, ఆ పైన యేం చెబుతుందో తల్చుకుందుకు కూడా భయపడ్డాడు, శేషు. దుర్గ తెలివైంది అనుకున్నాడు, లోపల వెంకాయమ్మగారి దృష్టితో ఆలోచిస్తే బాలామంది వయసువాళ్ళకన్నా- అందం, అర్హతలూ వున్న అవివాహిత. ఆమెతో పరితూగగల వధువు తనకు దొరకదు. దొరక్కూడదు అనుకోగల భావాల సమ్మేళనం.

అక్కయ్యగా చూస్తే తనకన్నా, తులసి కన్నా తనకు తెలిసిన ఆడపిల్లలందరికన్నా దుర్గ తెలివైంది. బాగా మాట్లాడగల్గేది.

యిక తనకు తనుగా వూహించుకుంటే, పెళ్ళి కావలసిన ఆడది. వయసూ సొగసూ అందంగా అతుక్కుపోయిన శరీరం. మాటలు ఆ అమ్మాయికి దైవప్రసాదితాస్త్రాలు చెవులు మూసుకున్నా, మనస్సుకి తాడేసి వినిపించగల, ఆకర్షించగల మాటతీరు. ఆ వెనక వ్యక్తి. కాని ఆరూపం తన ఆరోప్రాణమయిన తీయని మమతముందు వోడిపోతుంది.

తన ఆరోప్రాణంగా అవతల గోడల వెనుక గదిలో నిద్రపోతున్న రాజలక్ష్మి కన్పించింది.


అలా వూహాలతో గడియారం రెండు గంటలు కొట్టడం వాళ్ళకి వినిపించింది.

"యిక నిద్రపోవాలి." అనుకుని పక్కకు తిరిగే సరికి కేశవమూర్తి మంచంమీద నుంచి లేచి, స్విచ్ కోసం వెదికి లైటు వెలిగించి తన వైపు చూస్తున్నాడు. తనతో చెప్పా పెట్టకుండా పారిపోతాడేమో అనుకున్నాడు శేషు

కాని కేశవమూర్తి తనతోకూడా తీసుకు వచ్చిన బేగ్ తెరిచి అందులో వున్న నల్లని ద్రవాన్ని గ్లాసులో వంచుకుంటున్నాడు. శేషుకు వారించాలో, మౌనంగా సహించి వూరుకోవాలో తెలియలేదు. తన దృష్టిని అతనికి తెలియకుండా కప్పె దుప్పటి నుంచి శేషు చూస్తూనే వున్నాడు.

గదంతా చిన్నగా మత్తువాసన గుప్పుమంది. కంఠం పట్టుకుని కేశవమూర్తి లైటు ఆఫ్ చేసి పక్కమీదకు చేరబోతూ వుంటే బయటనుంచి.

"శేషూ శేషూ" అన్న రాజశేఖరంగారి పిలుపు వినిపించింది.



కేశవ చేతనావస్థలో వుండికూడా అచేతనుడయ్యాడు. అచేతనుడైవుండి కూడా పరిసరాల్ని మర్చిపోలేక తెలివిలోకి అడుగు పెట్టడానికి భయపడి, సిగ్గుపడుతున్నాడు కేశవమూర్తి.

11

మనిషై పుట్టినవాణ్ణి పరిస్థితులు తీరిగ్గా కూర్చుని హాయిగా నిట్టూర్పకుండా యేదో విధంగా సంఘర్షణల పేర అలజడి కల్గించి కుదుపులు పెడుతూనేవుంటాయి. ఈ సమస్య తీరింది – ఈ రోజు హాయిగా వుండవచ్చునుకునే వాళ్ళు చాలా తక్కువమంది వుంటారు. కఠినమైన లెక్క చేసి సంతోషపడ్డ విద్యార్థిని వెంటనే మరో లెక్క తికమకపెట్టి తల దిమ్మెక్కించి, పై ఆనందాన్ని మర్చిపోయేటట్టు చేస్తుంది. సమస్యలనేవి యీ 'థియరీ'లోనే మనుష్యుల్ని వెంటాడుతూ వుంటాయి.

ఈ విషయం గురించే కాఫీహోల్లో దక్షిణామూర్తితో మాట్లాడుతున్నాడు, భుజంగరావు.

మొన్నటివరకూ అరుంధతి పురుడూ, వాడి పెళ్ళి కబుర్లూ అయ్యాయి. తులసి పెళ్ళి ఏలా అవుతుందో, చెయ్యగలనో లేదో నాకే అర్థం కావడంలేదు. [illegible] అన్నాడు వ్యథగా.

"ఏఁం చేసేది ఆలోచించాలి, మొత్తం."

"పోనీ యిల్లు అమ్మేయ్య మంటారా?"

భుజంగరావుగారు అరుంధతి పెళ్లి కనీ, అప్పటి యింటి ఖర్చుల గురించీ, తులసీ శేషుల చదువుల నిమిత్తం ప్రోనోట్లు వ్రాసి యింటి మీద డబ్బు తీసుకు వచ్చాడు. కాలం కలిసిరాక, అవకాశం లేక క్షీణత వలనా ఆ వడ్డీతో మునిపడి యీనాటికి అంతెబ్బ మారిపోతూనే వుంది. క్రిందటిరోజు డబ్బు అప్పుగా యిచ్చిన రాజేశ్వరరావుకి నానా మాటలూ అని కోర్టుకు వెడతానని కూడా బెదిరించాడు.

"యిల్లు అమ్మద్దు. నాక సేక అక్కర్లే తరువాత."

ఏదో విధంగా చేసి, ఆ డబ్బుతో తులసి పెళ్లి చెయ్యాలనుకుంటే - దానికి తులసి ఒప్పుకోవటంలేదు"

పోనీ రాజేశ్వరరావుని దావా వెయ్యనివ్వండి. కోర్టుకు వెడదాం - అంతేగా. మన ప్రోనోట్ చూపించి అంత మొత్తాన్ని వాయిదాల మీద కట్టలేమని, టైము అడుగుదాం."

"మీరు లాయరు కాబట్టి యిట్టే తేల్చిపారేశారు."

దక్షిణామూర్తి చిన్నగా నవ్వి అన్నాడు. "కోర్టు మనకు టైము యిస్తుంది."

"కాని యిన్‌స్టాల్‌మెంట్స్ మీద తీర్చాలన్నా అందుకు డబ్బు కావాలి కదా? నాకేం తోచటం లేదండీ" అనేశాడు నిస్పృహగా.

వాళ్ళిద్దరూ రెండు రాత్రుళ్ళు ఆలోచించి తేల్చుకోలేని సమస్యని తులసి యిట్టే విప్పి చూపగల్గింది. అందుకే అంది.

"అది కాదు నాన్నాయ్— మనిల్లు ఎలాగూ పెద్దదే-వుంటున్నది. మేం ముగ్గురం. నాలుగు గదులు మాకు చాలు కనక మిగిలింది అద్దెకిస్తే సరి" అంది.

భుజంగరావుగారు ఆశ్చర్యంగా చూశాడు తులసి వైపు.

"అవున్నాన్నా. యింత పెద్దయిల్లు మనమేం చేసుకుంటాం. కొంతైనా పాతిక రూపాయలు రాకపోవు."

యీ కబుర్లు విని, వచ్చిన అరుంధతమ్మగారు అనేసింది...

"యిదేమి కొత్త చుట్టాలా, పక్కాలా వచ్చి కొంచెం. పైగా ఎటువంటి మనుష్యులు వస్తారో."

"ఏఁం ఫర్వాలేదమ్మా. మంచి తనం అంటావా, అది మన మాటని బట్టి వుంటుంది."

"అయినా" అన్నాడు సందిగ్ధంగా వడ్డలో తండ్రి.

"కావేరి చెప్పింది నాన్నా-సోషల్ రిలో టైపిస్ట్ పోస్టు ఖాళీగా వుందిట. నన్నుకూడా అప్లికేషన్ పెట్టమంది" అంది దూరంగా చూస్తూ.

"నువ్వు ఉద్యోగం చేస్తావా" అంది లలితమ్మగారు ఆశ్చర్యంగా.

"అవును."

"నీకు మతిగాని పోయిందేమిటి. చదువయ్యింది. ఇక ఉద్యోగం వెలగబెడుదువుగాని ఇక వేరే తలెత్తుకోనక్కరలేదు..."

"ఉద్యోగం చెయ్యడంలో తప్పేం లేదు." అన్నారు దక్షిణామూర్తి. లలితమ్మగారు మాట్లాడాలనుకునే లోపే భుజంగరావుగారు...

"నువ్వు లోపలికి వెళ్ళు" అన్నాడు భార్యవైపు చూస్తూ. ఆ దర్పిష్ట వదనంతో, అయిష్టంగా లోపలకు వెళ్ళింది

భుజంగరావుగారు తులసి ఉద్యోగం గురించే ఆలోచిస్తున్నాడు. పెళ్ళి చెయ్యవలసిన వయసులో, అది ఆపుచేసి కూతురు ద్వారా ఉద్యోగం చేయించడం-తన గురించి ఎవరేమనుకుంటారోనని ఊహించుకుంటే బాధ, ఆ బాధ వెనక నరనరాల్లోని అసమర్ధత ఉబుల్పుతోంది -

"నువ్వెళ్ళు తులసీ. నాన్నా నేనూ కలిసి ఆలోచిస్తాం" అన్నాడు దక్షిణామూర్తి.

"ఇది తప్పుకాదా దక్షిణామూర్తీ"

దక్షిణామూర్తి ఆలోచనల నుంచి తప్పించుకుంటూ అన్నాడు...

"ఆలోచిస్తే వెనకటి రోజుల్లో మనం చాలా తప్పులు చేశాం. ఆ తప్పుల ప్రభావమే ఈ సమస్యలకు కారణం అనుకుంటున్నాను నేను."

"నిజమే."

"అందుకే ప్రవాహాన్ని పెద్ద ఉరవడి వున్నచోట ఆపాలని ప్రయత్నించేకంటే ఇలా ప్రశాంతంగా వున్నప్పుడే ముందు ఆలోచనలతో సరిచేసుకోవాలి."

"తులసి బాధ పడదంటావా."


"బాధ మర్చిపోవడానికే తులసి, ఈ పని చేస్తోందేమో కో?"

"మరేం చేస్తుందిలే. వాళ్ళ ప్రతి కులపట్లా, ఇంటిపట్లా నేను బాధ్యతారహితంగా ప్రవర్తించిన మూలంగా, యువతి జీవితాలకు వాళ్ళే బాటలు వేసుకోవాల్సి వస్తోంది. నా చేతకాని తనాన్ని - భగవంతుడు పిల్లలద్వారా నాకు నిరూపించి చూపిస్తున్నాడు."

దక్షిణామూర్తిగారు నవ్వడం మాత్రం చేశారు. ఆ నవ్వులో చేతకాని తనం, బాధ, శోక విభ్రమైన స్వయంకృతాపరాధం అన్నీ కదలాడాయి.

ఆ మరునాటి ఉదయానికి తులసి- తన స్వహస్తాలతో వ్రాసిన "టూ లెన్" బోర్డుని వీధి గోడకు తగిలించింది. ఆ బోర్డుని చూడగానే ఆమెకు "తన చదువు ఈ విధంగా ఉపయోగపడింది, మొదట" అనిపించింది.

లలితమ్మగారు కలవర పడుతూ,



ఆ బోర్డుని చూడ్డం కూడా చెయ్యి లేదు. భుజంగరావుగారికి అది వెక్కిరిస్తూ దర్శన మిచ్చింది. ఎంత చిరాకంగా వున్నా, ఆయనకు తన అసమర్థతని కళ్ళముందు ఫ్రేంలో కట్టబడినట్టు అనిపించింది. వీధిలో చాలామంది ఆ బోర్డుని చూస్తారు. వెంటనే వాళ్ళకు తన రూపం, తన చరిత్ర గుర్తు కొస్తుంది. వాళ్ళు వెంటనే జాలిగా నవ్వుతుంటారో హేళనగా చూసి ముందుకు సాగి పోతారో తల్చుకుంటే మరీ చిన్నతనం అనిపించసాగింది.

12

తులసి వుద్యోగానికి అప్లికేషన్ పెట్టిన పదిహేను రోజుల్లో 'పోస్టింగ్ ఆర్డర్స్' వచ్చాయి. వెంటనే అదే విషయం తల్లికి చెప్పింది సంతోషంగా. ఆవిడకు కూతురు వుద్యోగం చెయ్యడం మతరాము ఇష్టం లేదు. అప్పటికే రాజేశ్వరరావు కోర్టులో భుజంగరావుగారి దావా వెయ్యడం, నెలకు యాభైరూపాయల చొప్పున కోర్టు ద్వారా చెల్లించే పద్ధతిని రాశారు

...తం అన్నీ జరిగాయి. ఇవన్నీ లలితమ్మగారికి, భర్త చేసిన పొరపాట్లకు నిదర్శనంగా కన్పించాయి. ఇప్పుడి – కూతురు ఉద్యోగ విషయంలో కూడా భర్త తన మాట ఖాతరు చెయ్యకపోవడం ఆవిడకు ఉక్రోషమే తెప్పించింది. భర్త చేతకానితనం వెనుక దాగిన తన అసమర్థత కూడా కొద్ది కొద్దిగా గుర్తుకు రాసాగింది. "అసమర్థుని చేతకానితనం వల్లే సంసారాలు పాడవుతాయని" తల్లి చెప్పిన మాట గుర్తొచ్చింది. అవును. తన మాట భర్త వినేటట్టుగా చేసుకోలేకపోయింది – మొదటి నుంచీ కూడా. అది తన తప్పో, చేతకానితనమో, నిర్ధారణగా ఆవిడకే తెలిసిరాలేదు.

ఇక – తులసికి పెళ్ళి చెయ్యమని భర్తను పోరడం తప్పించి ఆయనెలా చెయ్యగలడో నిజానికి ఆవిడకూ తెలియదు. అలా పెళ్ళిమాట వెనక్కి తోసి తులసిని వుద్యోగానికి పంపడం అదీ కావేరితో... వరుసగా ఆవిడకు తప్పనివే కన్పించాయి. ఆలోచనల తోరణాల్లోంచి వెక్కిరింపుగా తప్పుతూ పైగా కావేరి అంటే ఆవిడకు ఇష్టం లేదు. పెళ్ళయి సంసారం లేకుండా పుట్టింట్లో వున్న ఆ అమ్మాయితో తన కూతురు తిరగడం, ఆలోచిస్తే మరీ వెగటనిపించింది. అయినా తమాయించుకుని అంది...

"ఇంకేం తండ్రీ కూతుళ్ళ మాట ప్రకారమే జరిగిందిగా..."

"అదేమిటమ్మా అలా అంటావు."

"అవునే పెళ్ళి పేరంటం లేకుండా నువ్వు వూరమ్మట తిరిగి సంపాదించడం మీ నాన్నకు ఆనందం కావచ్చుగానీ నాకెలా అవుతుంది?"

తులసి మాట మారుస్తూ అంది "ఇంట్లో వుంటేనే మార్పు వస్తుందా, అక్కడ కూర్చోవడం, అంతే"

"ఇలా వుద్యోగాలు చేసేవాళ్ళను చేసుకుంటానికి యే పెళ్ళికొడుకు ముందుకు వస్తాడో నాకు తెలియకుండా వుంది తల్లి..." ..అని పోయింది, బాధతో మాట్లాడలేక.

తులసి నవ్వుతూ అంది. "అమ్మా నీకు పదేళ్ళ వయసులో పెళ్ళి అయితే, ఆ సంగతి అక్కడాపుతూ తల్లిగా నువ్వు పదిహేనేళ్ళు యేమైనా గానీ పెళ్ళి చెయ్యలేకపోయావు. చూశావా అమ్మా, రెండు తరాల్లో యెంత మార్పు వచ్చిందో. కాలం తెచ్చిన మార్పును మనమేం చేస్తాం?"

"అదేమోగానీ ఆ కావేరితో తిరక్కు. దాన్ని చూస్తే నా కసహ్యం."

"అదేమిటమ్మా అలా అంటావు."

"ఇంకేం మనాలి. ఈ వుద్యోగం పిచ్చి నీకు పట్టించింది కావేరి కదూ?"

తులసి యేం మాట్లాడలేదు.

"అదేం సంసారమో, యేం మనుష్యులో భగవంతుడికే తెలియాలి" అని లోపలకు వెళ్ళిపోయింది లలితమ్మగారు.

"అవును. వాళ్ళు వింత మను

ష్యులు

ష్యాలే. కాని వాళ్ళనలా చేసింది ఎవరు?" అనుకుని ప్రశ్నించుకుంది తులసి మనసులో.

దక్షిణామూర్తిగారు వాడానిక వృత్తు జాకీ కాదలో పేరు మోసిన లాయరు. ఈ రోజున కూడా వితా వరం వచ్చి ప్రాధేయపడుతూ వుంటారు చాలామంది, వచ్చి తమ కేసుల్లో పని చెయ్యమని. కానీ ఆయన ఆ వృత్తి అంటే విరక్తి పెట్టుకున్నట్టుగా మౌనంగానే తిరస్కరిస్తాడు.

ఆ రోజుల్లో ఆయన ప్రాక్టీస్ గురించి ఒక్కమాటలో చెప్పాలంటే-ఆయనకు భోజనం చెయ్యడానికీ, యింటి గురించి ఆలోచించడానికి గానీ తీరిక వుండేదికాదు. ఆఫీసు నిండుగా క్లయింట్స్‌ని పెట్టుకుని, పని దాటేవరకూ వాళ్ళతో వాగి, ఆ తరువాత రెండు మెతుకులు కతికి కోర్టుకు వెళ్ళిపోయేవాడు. సాయంకాలం ఆరు గంటలకు తిరిగొచ్చి భోజనం ముగించుకుని వెంటనే టౌన్‌హాల్ క్లబ్‌కువెళ్ళి, రాత్రి పది గంటల వరకూ అక్కడే గడిపేవాడు.

ఆయన వచ్చేవరికి యింట్లో పిల్లలందరూ నిద్రపోయేవాళ్ళు. భార్య వర్ధనమ్మ మాత్రం పాలు కాచి యివ్వడంకోసం అన్నట్టుగా మెలకువగా వుండేది. ఒక్క ఆదివారం మాత్రమే ఆయనకు పిల్లలూ, పిల్లలకు ఆయనా కన్పించేవాడు. మాట్లాడినా, యేం చేసినా ఆ రోజే. అలా పదిహేను సంవత్సరాలు ఆయన యింటిని పట్టించుకోకుండానే గడిపేశాడు.

ఇంట్లో ఆయన విధవ చెల్లెలూ, మరో తలమాసిన మేనత్తా వంటా వార్పూ చేసేవారు.

ఆయనకు కావేరిపైన పెద్ద పిల్ల

● పేర్రాజుకు సంగీతంలో ఫస్టుప్రైజు వచ్చేవరికి అందరూ ఆశ్చర్యపోయారు. 'సంగీతమంటే ఓనమాలు తెలియని పేర్రాజు కా ఫస్టుప్రైజు' అని ముక్కుమీద వేలేసుకున్నారు. తనకొచ్చిన బహుమతి తాలూకు పుస్తకాల్ని స్నేహితులందరిమధ్యనా పెట్టి గర్వంగా విప్పాడు పేర్రాజు.

మొదటి పుస్తకం: శివస్వరాలు

రెండోది : శృతితప్పిన రాగం

మూడో : రాగహీన

—అందేవ్ (వైజాగ్)

సుందరి. కావేరితరువాత శ్యామలా కలిగారు.

స్వంత వ్యాపకాల్లో, సంసారం, పిల్లల గురించీ దక్షిణామూర్తిగారు పట్టించుకోకపోతే ఇటు వర్ధనమ్మ కూడా పిల్లల విషయంలో అంతే నిర్లిప్తతతో ప్రవర్తించింది. వర్ధనమ్మ గారు తనకు పెళ్ళి నిశ్చయమైన రోజు నుంచీ భర్తమీదా, అత్తవారింటిమీదా పెద్ద ఆశలు అల్లుకున్న మనిషి. అలాంటిది దక్షిణామూర్తి ప్రవర్తన ఆమె కలల కూడికలో పొచ్చుకగుల్ని యెప్పుడూ బేరీజు వేసి చూపించి, కన్నీరు కార్పించేది.

దానికితోడు ఆవిడ కలల్ని మరీ వెక్కిస్తూ ప్రపంచ ప్రవేశం చేసింది, పెద్దపిల్ల సుందరి. పుట్టుకతోనే అవకరం వున్నపిల్ల. ఆ అమ్మాయికి పదేళ్ళ వరకూ మాటలు రాలేదు. డాక్టర్లకు చూపించినా లాభంలేక పోయింది. మాటలు వచ్చిన తరువాత కూడా అవి ముద్ద మాటలే అయ్యాయి. చిలక పలుకులు చెప్పే పక్కింటి పిల్లల్ని చూసి వర్ధనమ్మ చాలా రోజులు యేడ్చింది. దానికి తోడు సుందరికి పిచ్చిగా చూడ్డం, వెర్రిగా ప్రవర్తించడం, అన్నీ ఎవరో నేర్పుతోన్నట్టుగా త్వర త్వరగా రావడం మొదలు పెట్టాయి. వర్ధనమ్మ మాత్రం సుందరికి బట్టలు కట్టడం దగరనుంచీ, యెవరైనా చుట్టాలువస్తే యే విధంగా మాట్లాడాలో, కూర్చోవాలో మారి... పోసేది. కానీ తల్లి యెన్ని చెప్పినా సుందరి, తన సహజ ధోరణిలో అడ్డదిడ్డంగా బట్టలు కట్టుకుని వచ్చిన వాళ్ళని జంతువుల మాదిరి చూస్తూ తనలో తనే నవ్వుకునేది. అందరూ వెళ్ళిపోయిన తరువాత వర్ధనమ్మ సుందరిని బాదబాది ఆ కోపం తీరిన తరువాత గదిలోకి వెళ్ళి తనలో తనే యేడ్చేది.

కూతురి అమాయకత్వం లోకానికి తెలియకుండా కప్పిపుచ్చాలన్న ఆతుర్దా, తన కడుపున పుట్టింది పిచ్చిది కాకూడదనే దుగ్ధా-ఆవిడలో యెంతటి బలవత్తరమైన కోరికలైనా, విధి అనేది వొకటి వుందనుకుంటే, అది వర్ధనమ్మగారిమీద పగదీర్చుకుంటుకే ఇలా విజృంభించింది అన్పిస్తుంది, యెవరికైనా...

ఆవిడ ఆశ వొక్కటే - సుందరి పిచ్చిది కాదని అందరూ అనుకోవా అని, సుందరి గురించి ఎవరికీ తెలియకూడదని. కానీ ఆమె ఆ కుతకుతలతో ప్రారంభమై ఆఖరికి ఆవిడను మొహం మీదే అడిగేవరకూ యెదిగాయి. పైగా యింట్లో కావేరి, శ్యామలా "పిచ్చి అక్కయ్య" అంటూ సుందరిని పిలవడం, వెక్కిరించడం యెన్నో సార్లు వర్ధనమ్మగారు చూసింది. వాళ్ళను బెదిరించి లాభంలేక పోయింది, ... అంతో ఆవిడ తన అశక్తత ... చ్చింది. ఆ అశక్తత పెరిగి ... విరక్తిగా మారింది. ... ంటుంది ... కన్నబిడ్డల్ని తన, అతు-

...



పొజ్జగో వుంచుకోవడం, వారిపట్ల తన ప్రేమను వ్యక్తీకరించడం మానివేసింది. చిన్నపిల్లలు సహజంగా లాలించే వారిపట్ల యెక్కువ మోజు చూపిస్తారు. ద్వేషించే వారి యెడల విముఖతా, అయిష్టం వొక్కొక్క సంఘటన దృష్ట్యా వారి జీవనాలాల్లో విత్తులు వేయడం ప్రారంభిస్తుంది. ముఖ్యంగా వరదమ్మగారి విముఖత కావేరి మనస్తత్వంమీద యెక్కువగా పనిచేసింది- చిన్నతనంనుంచీ కూడా.

కావేరి చాలాకాలం - తల్లినీ, తండ్రినీ అందని వస్తువులుగానే భావించుకుంటూనే వచ్చింది. యేం అవసరం కలిగినా అత్తయ్యనో అమ్మమ్మనో అడిగేది. వాళ్ళ దగ్గరే మారాం చేసేది. ఆ సమయంలో వరదమ్మగారు అటుగా వచ్చినాకూడా తనపని చూసుకుని వెళ్ళిపోయేది తప్ప కూతుర్ని పట్టించుకునేది కాదు.

దక్షిణామూర్తిగారిలో సంసారం గురించిన ఆలోచనను రేకెత్తించింది కావేరే. సుందరితోపాటు యెదిగి తన కళ్ళముందు తిరుగుతూవుంటే తండ్రిగా తన బాధ్యత గతంలో కదులాడింది కొత్తగా. అప్పైన కర్తవ్య

నిర్వికారంగా, పెల్లుబికిన ప్రేమగా నీటి వలలూ, వలపులూ వేసుకుని శాఖోపశాఖలుగా విడిపోయింది. అంతలోనే భార్యతో అన్నాడు

"సుందరి పెళ్ళి చెయ్యగలం అంటావా."

అలాంటి మాట్లాడలేము...

"ఏమో" అన్నాడు.

"ఏమిటో" అంది పరధ్యాన్నంగానే

"పదివేలు పోస్తే ఎవడో ఒకడు ముందుకు వస్తాడు.

కాని దాని భవిష్యత్ మాటేమిటి? పెళ్ళిపేర దాని జీవితం నాశనం చేసినట్లవుతుందేమో?"

పార్వతమ్మ ఆలోచనలు మెదడులో కొన్ని కేంద్రాల్ని తొలుస్తూంటే నీళ్ళునిండిన కళ్ళతో భర్తని చూసింది.

"వద్దు. దానికి దేవుడూ దగా చేసి-నట్లు, మనం అన్యాయం చేస్తే పోతు సివి దాని ఆత్మ ఘోషిస్తుంది. మన కళ్ళముందే వుండనీ" అన్నాడు పర్యవసానం వూహిస్తూ.

"మన తరువాత దాన్నెవరు చూస్తారు."

"దేవుడు" అన్నాడు.

దక్షిణామూర్తి తత్వంలో చదువుకునే వయసులోనే వివేకానంద, అరవింద, రామకృష్ణ పరమహంసల ఫిలాసఫీ నిద్రపోతోంది. కాని తరువాత ఎదురయిన - తీరికలేని బాధలలో గది నీరు తగలని విత్తుగా ముడుచుకుని వుండిపోయింది. యివాళ రోజుల- సుందరికి జరిగిన, జరుగుతున్న అన్యాయానికి కర్త, కర్మలను వెదుకుతున్నప్పుడు మొదటిసారి ఆ విత్తుకు వాకేసారి గాలి నీరూ తగిలి లోపలి ప్రాణి లేతగా బతుకుని పరిజ్ఞానుకోవడం మొదలు పెట్టింది.

సుందరి బ్రతుక్కి దేవుడు జవాబుదారీ అనుకున్నారేగాని ఆ దంపతులు యిటు కావేరి భవిష్యత్ కు సుందరి అప్రయత్నంగా అడ్డు తగులుతుందని తెలుసుకోలేకపోయారు. సుందరి గురించి బాధపడి అది అయిన తర్వాత కావేరిని వాహంగురించి ఆలోచించి ఆ ఆలోచనలుంచి నిర్ణయానికి వచ్చేసరికి కావేరికి యిరవై సంవత్సరాలుదాటాయి. యింటర్ పాసయ్యింది.

దక్షిణామూర్తిగారు కావేరిని పెళ్ళి చూపుల నిమిత్తం ఆహ్వానించడానికి పొడుగూరు వెడితే పెళ్ళికొడుకు తండ్రి అడిగాడు...

"మీకు పెళ్ళి చేయాల్సిన పెద్దమ్మాయి వుండాలికదా? ఆ అమ్మాయి పెళ్ళి అయ్యిందా?" అని

దక్షిణామూర్తి యీ ప్రశ్న తట్టుకోవల్సి వుంటుందని వూహించలేదు. మావాడికి యిప్పట్లో పెళ్ళి చేసే వుద్దేశ్యం లేదండి."

దక్షిణామూర్తిగారు మరోచోటుకి పోకబుచేసి మరీ వెళ్ళారు. వాళ్ళూ అలాగే అడిగారు.

"మీకో పిచ్చిఅమ్మాయివుండాలి- యీ పెళ్లి కూతురు కాదుగదా" అని

"ఎవరూ" అన్నాడు గుండెలు మండిపోతూంటే

"కాకపోతే మంచిదేగాని, యిటు వంటివి వంశ పారంపర్యంగా రావొచ్చు అంటారు." అన్నారు, కొన్ని తరాలకు అఘాతం పులుముతూ

సంబంధాలు యెందుకు చెడిపోతున్నాయో, ఆయనకు అర్థం కాలేదు. "డబ్బు విలువయ్యింది" అనుకునే ఆయన వూహ యీ రోజున తలొగ్గడం మొదలుపెట్టింది. కొందరు డబ్బులో ఏవేమిటని కొట్టిపారేశారు. మరి కొందరు అత్యంతరమైన షరతులు మొహంమీదే అడిగారు. అప్పటినుంచీ దక్షిణామూర్తిగారు దూరంగా స్థిరపడ్డవాళ్ళని వెదకడం మొదలు పెట్టారు. కులగోత్రాలంటే లెక్కింపు చెయ్యని వాళ్ళని వెదికి తీసుకు వచ్చారు. వాళ్ళుకూడా పిల్ల నచ్చితే చాలా నిబంధనలు పట్టించుకోనివాళ్ళే,

కావేరి అందగత్తె కావడంతో దక్షిణామూర్తిగారికి కొంచెం ధైర్యం కల్గింది. పెళ్లి చూపుల తంతు ముగిసింది. ఆయన పెళ్లివారితో ఆఫీసు రూంలో కూర్చుని మాట్లాడుతుంటే - సరిగ్గా ఆ సమయానికి "నాన్నగారూ" అంటూ సుందరి అవతవకగా కట్టుకున్న చీర చూసుకొని మురిసిపోతూ "నేను మేటినీ సినిమాకు వెళ్లొస్తానండి" అని అడుగుతూ వచ్చి ఆయన కుర్చీచేతిమీద కూర్చుంది.

అక్కడి వాళ్ళందరి హృదయాలూ మూగపోయాయి...

"సరేలే నే తీసుకువెడతాను" అన్నాడు కంఠం తీరపలుకుతూంటే దక్షిణామూర్తిగారు.

"ఎవరా అమ్మాయి, యెవ్వరికి" అన్నాడు వచ్చినవాళ్ళలో ఒకాయన

దక్షిణామూర్తిగారు "నా పెద్ద కూతురు" అని మొదలుపెట్టి అంతా చెప్పి "ఈ నిజం మీ దగ్గర దాచాను నిజమే. దీని బతుకు దేవుడు పాడుచేశాడు. దీని మూలంగా మనుష్యులందరం కలిసి ఆ అమ్మాయి జీవితాన్ని మట్టికరిపిస్తామా చెప్పండి" అంటూ ప్రాధేయపడ్డాడు.

"మీరు చెప్పింది నిజమే. కానీ యేదోవిధంగా ఆ అమ్మాయికి పెళ్లి చెయ్యండి, తరువాత ఆలోచిద్దాం" అన్నాడు పెళ్లిపెద్ద లౌక్యంగా తప్పుకుంటూ.

చాలా రోజులవరకూ దక్షిణామూర్తి వర్ధనమ్మ, కావేరి యెవరికి వారుగా బాధపడ్డారు. యీ సంఘటనతో కాని మరీ సౌభాగ్యం పోగొట్టుకున్నది కావేరి మాత్రమే.


ఆ అమ్మాయికి [illegible]గా తన పెళ్ళి కబుర్లు యీ విధంగా ధ్వంసం అయిపోతూంటే మొదట తేలిగ్గా

కన్పించినా తరువాత అది పెన వేసుకుని భయంకరంగా కన్పించసాగింది. ఆశలు ఊగే వయసులో, కోరికలు చెలరేగే సమయంలో నిరాశ అనేది పొడ చూపనే కూడదు. ధైర్యంగా చీకట్లో నడిచివెళ్ళే వ్యక్తికి ఒక్కసారి కాళ్ళకింద తాడు పడి, పాము అనే భ్రమ కల్గితే చాలా రోజుల పాటు ప్రతి తాడూ, పాములా కన్పించి భయపెడుతూ కొంత పిరికితనం ఆపాదిస్తుంది.

చదువుకుని యిటు తండ్రి హోదాతో జీవితం అంటే సుఖ స్వప్నంగా వూహించుకుని ఒకరి బ్రతుకుతో మరొకరి బ్రతుకు ముడి వేసుకుని వుంటుదనే నిజం తెలియని కావేరి కూడా పై మనిషిలా రోజు రోజుకు మారిపోయింది. ఆ మార్పు వెనుక ఆవేశం. కోపం తెలియని తెరల వెనుక మనుష్యుల మీద ఈర్ష్యతోపాటు, కొంత స్వంతం గురించి తెగింపు కూడా కలుగుతుంది. అదే మార్పు కావేరిలోనూ వచ్చింది.

రోజూలాగే పేపరు తిరగవేస్తూంటే కావేరికి 'వధువు కావాలనే' ప్రకటన ఒకరోజు అశగా పెద్ద అక్షరాలుగా తిరుగుతూ కన్పించింది. అర్హతలు చూసింది. చాలా మటుకు సరిపోయాయి. వెంటనే వుత్తరం వ్రాసింది. జవాబు కూడా వచ్చింది. అతని పేరు సత్యం. హిందు యెలక్ట్రికల్స్‌లో పని చేస్తున్నాడు. నెలకు రెండు వందలు సంపాదించుకుంటున్నాడు. ఎక్కడో 'సౌత్'లో తమ్ముడు మాత్రం వున్నాడు. యివన్నీ వ్రాసినా అఖర్ని వ్రాసిన అతని అభిప్రాయాలు కావేరిని ఆకర్షించాయి.

నేను పెళ్ళి చేసుకోవాలని చాలా మంది యువకుల్లాగే ఇరవయ్యో యేట నుంచీ అనుకుంటున్నాను. ఆ వయసులోనే ఉద్యోగం పేర ఇక్కడకు రావడం జరిగింది. మన దేశంలో ముఖ్యంగా ఆంధ్రదేశంలో మగవాళ్ళకు 'ప్రోపగాండా' మీద పెళ్ళిళ్ళవుతున్నాయని నా నమ్మకం. యే అన్నో, దగ్గర బంధువో ఈ ప్రోపగాండిస్టులు. బయట జనాన్ని కలుసుకున్నప్పుడల్లా అవసరం అయినా 'ఫలానా మా వాడు బి.ఏ.; యం.ఏ.; మంచి కుటుంబీకుడు, ద్వ రసుడు' అత్తుకుపోయేటట్టు చెప్పడం నేను చూశాను. ఈ విధంగా కొంత ఆతృత పుట్టించి వదుల్తే, తరువాత అది రాజుకుంటుంది. ఇక నాకీ ప్రోపగాండా చెయ్యటానికి ఆంధ్రదేశంలో నా అన్నవాళ్ళు లేరు. యెక్కడో దూరంగా పని చేస్తున్న వాడి గురించి యెవరికి ఏం తెలుస్తుంది, కనుక. 'ప్రోపగాండా లేని యెవరో ఒకరిని పెళ్ళి చేసుకోవచ్చుగా' అని మీరు ప్రశ్నిస్తే నా జవాబు. మా ఆఫీసులో కూడా అవివాహితలు వున్నారు. వారిలో



అందగత్తెలూ వున్నారు. కానీ కర్మ. వీరారు కలిశే నవ్వుతారు. ఫలానా ఈ అమ్మాయి భార్యగా రావుంటుం దని 'ఇన్ ఫరమ్' చేసుకుని ఆ 'ఇన్ స్టింక్ట్' తో ప్రేమించడం మొదలు పెట్టడం ఏ మనిషికి అయినా అసంభవమని నా వుద్దేశం. ఈ నా ఉద్గారాలకు మంచు ఇలాంటి వివాహమే అన్పిస్తోంది' సత్యం, కావేరి అమరు నాలో సత్యానికి జవాబు వ్రాసింది. తన అక్కలూ, కట్టుంకాన్ని పరిచయం చేస్తూ. అక్కల్ని సుందరి గురించి - వ్రాయాలా, వద్దా అని ఆలోచించి, వ్రాయటానికి నిశ్చయించుకుని. ఏవిధంగా అక్కగారు తనకి తెలుసు విర్చింది వ్రాసింది. తన ఫోటో నొకటి పంపించింది.

తిరుగుటపాలో సత్యం వుత్తరం ముక్తాన్ని వ్యాఖ్యానించకుండా 'మీ ఫోటో చూసిన వెంటనే మనిషితో మాట్లాడాలనే ఆవేశాన్ని తట్టుకోలేక పోయాము. మీరు కోరిన ప్రకారం పదో రోజున, కాకినాడలో మీ ఇంట్లో వుంటాము' అంటూ వుత్తరం ముగించాడు. అతను పంపిన ఫోటో చూసి కావేరి తీయని కలలు కనలేదు. భవిష్యత్ మస్త్రీ పక

కరిగా మాత్రం వరిపోల్చుతుంది - అంతే.

మరుక్షణంలో కావేరికి తల్లి తండ్రీ గుర్తొచ్చారు. ఈ చొరవకు వాళ్ళేమంటారో వూహించుకుంటే చెమటలు పట్టాయి. కానీ జరిగేది తను ఆపలేదు. జరిగేదానికీ, ముందు దారిని సుగమం చేసుకుందుకూ కావల్సింది ధైర్యం వొక్కట్టే అన్పించింది. అందుకే తండ్రి దగ్గరకు వెళ్ళి నిమ్మదిగా కొంత చెప్పి ఆ పైన వుత్తరాలు యిచ్చి లోపలకు వెళ్ళి పోయింది.

అవన్నీ చదివి దక్షిణామూర్తి గారికి కూతురి తెగింపునట్లు ఆశ్చర్యం కల్గినా తన యిన్ని సంవత్సరాల చేత కాని తనం గుర్తొచ్చి "కావేరి మంచి పనే చేసింది" అనుకున్నాడు. పార్వతితో చెప్పాడు.

"ఇదేం గొడవో, నాకు మతి పోతోంది" అంది. అది మంచో చెడో తెల్చుకోలేక.

వారం తరువాత సత్యంవచ్చాడు. ఇంట్లో మరెవ్వరికీ అతను వరుడని తెలియదు. మొదట దక్షిణమూర్తి గారూ సత్యం మాట్లాడుకున్నారు. తరువాత వర్ధనమ్మగారు వచ్చి తన సంశయాల్ని తీర్చుకుంది. ఆ తరువాతే కావేరి అతనితో ముఖా ముఖిగా మాట్లాడింది.

వారం లోపునే రిజిస్ట్రార్ ఆఫీసులో వాళ్ళిద్దరి వివాహం జరిగింది. దక్షిణామూర్తి బార్ మెంబర్స్‌కు మాత్రం డిన్నర్ పార్టీ యిచ్చాడు. చాలా మంది యిది తెలిసి వెనక నవ్వుకున్నారు. మరి కొందరు ఆయన చొరవని ప్రశంసించారు. ఇంట్లో ముసలివాళ్ళకు మాత్రం ఇదంతా మాయలాతోచినా పైకి యేమీ అన లేకపోయారు సుందరి ఆ మాయ కంగా యే అలజడీ లేకుండా తిరి గింది.

శ్యామలకు మాత్రం కావేరి పెళ్ళి కొంత ఆనందాన్ని ఇచ్చింది. "ఇవన్నీ యెప్పుడు జరిగాయా" అనుకుని తన్ని తనే ప్రశ్నించుకుంది తప్ప కావేరిని అడగలేక పోయింది.

శెలవు పూర్తి అయిపోతోందని సత్యం కావేరితో కలిసి భోపాల్ ప్రయాణం పెట్టుకున్నాడు. వెళ్ళే రోజు దక్షిణామూర్తి రు వెయ్యి రూపాయలు అల్లుడి చేతిలో పెట్టి "యిక నుంచి నువ్వే నా కొడుకువి. అది నా కోడలు మాత్రమే. దాన్ని సుఖ పెట్టు. మీ రిద్దరూ ఆనందంగా వుండాలి" అన్నాడు పైమీది కండువాతో కన్నీళ్ళు తుడుచుకుంటూ. కావేరి సత్యంతో వెళ్ళిపోయింది.

* *

(సశేషం)

నిర్వచనోత్తమ రామాయణమ్

- **కో-ఇన్సిడెన్స్:** చిత్తజల్లు పడుతున్నప్పుడు, ఆకాశవాణి వారు "చిటపట చినుకులు పడుతూ వుంటే... చెలికాడే పక్కన వుంటే... ఎంత చక్కని హాయీ... ఎంతో వెచ్చగ వుంటుందోయీ..." అనే పాట ప్రసారం చెయ్యటం!

- **వర్జనీయపొగాకు:** కన్నెలకు ప్రవేశం: మరియు వర్జనీయమైన పొగాకు! జీనియస్లు మాత్రమే తాగు పొగాకు. కొండొకచోటది వికల్పమగు.

- **రుట్ బన్:** భూమి గుండ్రముగా వున్నదని నిరూపించు సాధనాల్లో ఒకటి. లేదా రెండు తలల పాము [illegible] దర్శనం?

- **యాచకం:** పెట్టుబడి, లాభనష్టాల బేరీజుల బెడదలేని వ్యాపారం

- **ఆధునిక చిత్రకళ:** అయోమయం - తమోమయం-

- **ఎం. బి. బి ఎస్.:** నిరుద్యోగ బ్రహ్మచారుల సంఘ సభ్యుడు (మెంబర్ బేకార్ బేచిలర్స్ సొసైటీ)

- **బ్రహ్మచారి;** ఓ స్త్రీ చిన్న కంఠాభరణంతో కలుసుకోలేకపోయినా, తన మదిగదిలో స్వప్నసుందరితో నిక్షేపంగా కాలక్షేపం చేసేవాడు.

● కళ్ళు : పెళ్ళికి ముందు తెరిపార చూసి - దాంతర్వాత అర్ధనిమీలిత నేత్రాలతో చూడ్డానికి ఉద్దేశించబడినవి.

● అవకాశవాది : వేడి నీళ్ళలో పడ్డప్పుడు - కానీలే, వేణ్ణీళ్ళస్నానం చేసేద్దాం... ఇంత [illegible] నీ కొంచెం మునిగిపోయింది- [illegible]

● స్పెషలైజేషన్ : కుడి కన్నుకో డాక్టర్ని - ఎడమ కన్నుకి మరో డాక్టర్ని చూసే యుగం.

● కాలయాపన : వాయిదా వస్తువుల మీద ఆత్మహత్య.

● కళ : ఇంటి కప్పుకి బదులుగా కనుబొమల్ని పైకెత్తడమే కళ.

● మానవసేవ : గొప్ప స్వార్థపరత్వం.

● ఆత్మ : ఒకరు మనని తొంగి చూస్తున్నారని హెచ్చరించే లోపలి గొంతుక

● అసూయ : కడరాత్రుల్లో పెళ్ళాం పక్కన పడుకునికూడా ప్రక్కింటి శోభ లోంచి శ్రీమతి అక్కతో సరసాలాడుతుంటే - ఇంకో అమ్మాయిలో కలిగే రియాక్షన్.

● స్వయం ప్రకాశితులు : బీద అరుపులు అరిచే యాచకులకు - అట్లా యాచించటం ఎంత నీచమో, తాము యాచించకుండా అంత స్థాయికి ఎట్లా రాగల్గారో తమ స్వీయ చరిత్రని చెప్పి పంపించేవారు

● కంట్రీ విస్కీ : పాత సీసాల్ని హఠాత్తుగా కల్పనవృత్తి [illegible] రేకెత్తించేది.

— రామవరపు జగన్మోహనరావు

దగ్ధ స్వప్న

కుసుమా రంగారావు

అందచందాలు, ఐశ్వర్యం, పెళ్ళాదా, తెలివితేటలు ఒకే చోట కలవడం అరుదు. అలా అన్నీ వున్న అదృష్టవంతుల్ని చూసి "వాళ్ళకేం పెట్టిపుట్టిన వి పరిలాంటి జీవితం" అని అనుకుంటాం. కానీ అలాంటి అదృష్టవంతులందరికీ జీవితంలో పరిపూర్ణత వుంటుందని చెప్పలేము. విధి అందర్నీ ఒక్కలా చూడదు. ఆస్తికులైనా విధి చేతిలో కీలుబొమ్మలే. ఎవరికి నిర్దేశించబడిన పాటలో వారు ఇష్టంవున్నా లేకపోయినా నడచి తీరవలసిందే.

రఘురామయ్యగారు తాసీల్దారుగా పనిచేస్తూ కావలసినంత సంపద, పేరు ప్రతిష్ఠలు సంపాదించారు. పార్వతమ్మ కూడా వారికి తగ్గ ఇల్లాలు. వాళ్ళకు దేవుడిచ్చిన వరంలా వాసుదేవరావు ఒక్కడే కొడుకు.

ప్రక్క వూళ్ళోనే రఘురామయ్యగారి చెల్లెలు శాంతమ్మ, బావమరది అనంతయ్యగారు వున్నారు. చెల్లెలంటే రఘురామయ్యగారి కెంతో ఇష్టం. అనంతయ్యగారికి సక్షేత్రం లాంటి భూమి, వ్యవసాయం వున్నాయి. కానీ ఆయనకు మనశ్శాంతి లేదు. ఎన్ని పూజలు చేసినా, వ్రతాలు చేసినా పుట్టిన బిడ్డలు దక్కటంలేదు. నలుగురు పిల్లలు పుట్టిపోయారు. తమకిక సంతానయోగం లేదని బాధపడుతుండేవారు. చింతలతో; దిగుళ్ళతో, అనారోగ్యంతో శాంతమ్మ చిక్కి శల్యమయింది. ఇంత ఆస్తి ఎవరికి పోతుందో అని అనుకునేవారు. ఇలా కష్టపడి సాగుచేయించడం, డబ్బు చేసుకోడం వృథా ప్రయాస అని

అనుకుంటూ విరక్తితో పడిపోయారు. ఆ విరక్తి తగ్గుతుండగా శాంతమ్మ మళ్ళీ గర్భవతి అయినా పోలేదు. పుట్టడం, పసిపిల్లలు అలా తంటుకుంటుండేవి. ఇద్దరి మనస్సులూ భయంతో ముడుచుకు పోయేవి. "ఆ భగవంతుడు, దక్కని పిల్లల్ని ఎందుకు చూపిస్తాడో! ఆయుష్షం వరకూ, కష్టపడడం వరకూ తమకు ఋణం. తరువాత ఇంకేం మిగలదు – అంతే" అలా బాధతో నుడులు తిరిగేవారు.

ఏనాడు చేసిన పూజ ఫలప్రదమైనదో! అయిదవ సారి పుట్టిన ఆడపిల్ల బ్రతికింది. ఐదేళ్ళు నిండేవరకు ఆ పిల్లకు ఏ ముద్దూ ముచ్చటా జరిపించలేదు. కనీసం పేరన్నా పెట్టలేదు. ఊళ్ళో తిరువత్తి రాగి కాడతో చెవులు కుట్టించారు.

ఇక రఘురామయ్యగారు ఊర్లో లేకపోయారు. తన చెల్లెలి కడుపు పంట కనాటికి నిలిచినందుకు ఆయనెంతో సంతోషించారు. చెల్లెల్ని, బావమరిదిని ఒప్పించి ఊళ్ళో పేదలకు అన్నదానం చేయించి ఆ పిల్లకు అన్నపూర్ణ అని పేరు పెట్టించారు. ఇన్నాళ్ళ తరువాత శాంతమ్మ దంపతుల కళ్ళల్లో దీపాలు వెలిగాయి. వాళ్ళ ఇల్లు మళ్ళీ కళకళలాడింది. వాళ్ళకన్నా ఎక్కువగా రఘురామయ్యగారు, పార్వతమ్మ సంతోషించారు.

ఆ ఆనందం, సంతోషం ఎక్కువ రోజులు నిలువలేదు. అన్నపూర్ణకు ఏడవ ఏడు రాకముందే శాంతమ్మ గర్భసంచి కాన్సర్‌తో బాధపడి తీసుకు తీసుకు చనిపోయింది. అనంతయ్యగారి శ్రమ, రఘురామయ్యగారు చేయించిన వైద్యం అన్నీ వ్యర్థమయిపోయాయి. అనంతయ్యగారు భార్యకు ఒక తండ్రిలా, ఒక తల్లిలా ఎంతో సేవ చేశారు. శాంతమ్మ భర్తను వారించలేక, ధైర్యం చెప్పలేక, ప్రియమైన కూతురి ముఖం చూడలేక లోలోన కుమిలిపోయింది. పాపం! త్వరలోనే భగవంతుడు ఆమెకు విముక్తి ప్రసాదించాడు.

అనంతయ్యగారు కూతుర్ని చూసుకుంటూ దుఃఖాన్ని దిగమింగుకున్నారు. అన్నపూర్ణకు ప్రాణంకన్నా ఎక్కువగా వేలమీద పడవనీయకుండా చూసేవారు. రఘురామయ్యగార్ని చెల్లెలు లేని లోటు బాలా క్రుంగదీసింది. చెల్లెలిగుర్తుగా మిగిలిన ఆ పసిదంటే ఆయనకు అంతులేని అభిమానం.

విధి వంకరగా చూస్తుంటే అభిమానాలు, ప్రేమలు ఏం చేయగలవు? ఉన్నట్లుండి, పొలం నుంచి వస్తున్న అనంతయ్యగారు పాము కరచి చనిపోయారు.

అస్థిపాస్తులకు తగిన కట్టుబాట్లు చేసి అన్నపూర్ణను తీసుకొని వెళ్ళిపోయారు రఘురామయ్యగారు



పుట్టలేని ఆ పిల్లమీద జాలివల్లో అనండి బంధుప్రేమ వల్లో అనండి పార్వతమ్మ అన్నపూర్ణను కన్నబిడ్డలా ఆదరించింది. [illegible]ంగా ఆడపిల్లలంటే మోజుపడే పార్వతమ్మకు ఆ లోటు ఈ రూపంగా తీరింది. పెద్ద కళ్ళతో సన్నగా రివటలావుండే అన్నపూర్ణ ఆయింట్లో అందరికీ ఆరో ప్రాణమయిపోయింది.

పార్వతమ్మ, రఘురామయ్యా పిల్లల్ని రెండు కళ్ళలా చూసుకునేవారు ఇక వాసుకి కూడా అత్త మానం తన ఇంట్లో వుండి తను చెప్పినట్లు వినే మంచి నేస్తం దొరికి నందుకు ఎంతో సంతోషం కలిగింది. ఇద్దరూ కలిసి స్కూలు కెళ్ళడం. కలిసి చదుక్కోవడం, కలిసి భోజనం చేయడం, కలిసి ఆడుకోవడం, అలా

ఒక్కతోటి వుండేవారు. చిరకాలం తు లకు తప్ప అంతా ఆ సీల్దారుగారికి ఇద్దరు పిల్లలుకుపేవారు.

రఘురామయ్యగారు పిల్లలమీద ఎంత ప్రేమ వున్నా పైకి కనబర్చే వారు కారు. చదువు విషయంలో గాని క్రమ శిక్షణ విషయంలో గాని చాలా ఖచ్చితంగా వుండేవారు. ఎవరు తప్పుచేసినా సరే శిక్ష అనుభ వించాల్సిందే. అల్లా అని వారి కోరికలకు సరదాలకు ఏనాడు అడ్డు పెట్టేవారు కారు. సమంజసమైన కోరుకున్నదేదీ వారి ఆమోదముద్ర వుండేది. వాళ్ళ అవసరాలని జాగ్రత్తగా కనుక్కుంటూ తక్షణం తీర్చే వారు. పిల్లలకు తనపట్ల భక్తి, గౌరవం తప్ప భయం ఏర్పడకుండా చూసుకునేవారు పిల్లలకూ ఆయనకు మధ్య ఎలాంటి దాపరికాలు, సంకో చాలు లేకుండా చేయగలిగారు. భర్త పట్ల అంతులేని గౌరవం, నమ్మకం వున్న పార్వతమ్మ కూడా పిల్లల విషయం వారిమీదే వదిలేసి తను నిశ్చింతగా వుండేది. పిల్లలసంరక్షణా భారం మరిచి అతిథి తనసేవమీద ప్రేమతోని ఆ పనిలో ఆవలసినంత తృప్తి శాంతిని పొందుతూండేది. జాగ్రత్తగా కావల కాచి పెంచిన తోటలోని వికసించిన పుష్పాల్లా వసూ, పూర్ణా దిన దిన ప్రవర్ధ మానంగా పెరిగారు.

పూర్ణ చదువులో చాలా చురుకై నది. వాసుకు పూర్ణలా స్ఫూర్తి చాలు లేనప్పటికి ఏ విష యమైనా వెంటనే గ్రహించే కంటే ఎంత శ్రమైనా పడగల నిర్భ, పట్టుదల వుండేవి.

కాలచక్రం గిర్రున దొర్లి పోయింది. వాసూ పూర్ణా మెడి సన్‌లో చేరిపోయారు. రఘు రామయ్యగారు రిటైరయిపోయారు. పార్వతమ్మగారు భర్త పడిన ప్రయాణాలు వనే ఊర్ధ్వ లోకానికి వెళ్ళిపోయారు. ఇంట్లో మిగిలిన ముగ్గురూ బంధువుల్లా కాకుండా అపమిత్రుల్లా, ప్రాణానికి ప్రాణం ఇవ్వగల స్నేహితుల్లా బంధు ప్రేమకు అతీతమైన అభిమానంతో వుంటున్నారు. ఒకరి మనసు ఒకరు తెరవడంలో కోరకుండానే ఒకరి కొకరు సాయం చేసుకోవడంలో ఎంతో తృప్తిని అనుభవిస్తూ వుండే వారు.

హడావిడిగా పరీక్షలకు వెళ్తున్న పూర్ణా, వాసూల కలంలో సిరా వుందో లేదో చూడటం, లేకపోతే పోయడం, వాళ్ళ జేబుల్లో పరివర్తు డబ్బు పెంచడం, పెన్సిల్స్ చెక్కి సిద్ధం చెయడం రఘురామయ్యగారికి ఎంతో తృప్తి కలిగించే విషయం. మామయ్యకు కావాల్సిన మందులు వున్నాయో లేదో చూసుకోడం, ప్రొద్దున్నే ఆయనకు కాఫీ అందేలా చూడటం పూర్ణకు ఇష్టమైన పనులు.

తంత్రికి ప్రియమైన సాహిత్యం వెతికి వెతికి తెచ్చిపెట్టడం వానుకు సరదా. కావ తీరువా, బట్టలూ పుస్తకాలు కర్దీ నీటుగా వుంచటం పూర్ణకు సంతోషం. పూర్ణ నోట్సులు దిద్దడం, కాలేజ్ టైముకు సబ్ మిట్ అయ్యేలా చూడటం, పూర్ణకు కొత్త [illegible] విషయాలు చెప్పడం వానుకు హాబీ. అలా నాలుగయిదేళ్లు విశేషాల్లేకుండా గడిపేశారు.

ఇద్దరూ హానర్సు గ్రాడ్యుయేట్ డిగ్రీలు కూడా తీసుకున్నారు. రఘురామయ్యగారి కోరికలు చాలావరకు తీరిపోయాయి. వానని పూర్ణకిచ్చి ముడివేస్తే ఆయన బాధ్యత తీరిపోతుంది. ఒకసారి ఇదే మాట ఇద్దరిముందూ చెప్పారు. ఇద్దరూ వద్దని అనుకున్నారు ఇదో పెద్ద సమస్య అన్నట్టు.

కానీ ఆయన బుర్రలో మరో ఆలోచన తటిల్లతలా మెరిసింది. ఆయన ప్రభుత్వోద్యోగం చేసి రిటైరయినా అంతకు దానిమీద పెద్ద మోజులేదు. పైగా ఒకరకమైన విరసన ఉంది. ఇంతగా కష్టపడి తగిన [illegible] వుద్యోగులు. వాళ్ళకు వంగి వంగి నమస్కారాలు చెయ్యడం, అణగి మణగి ఒదిగి వుండటం ఆయనకిష్టం లేదు. కొడుకూ, కోడలూ గవర్నమెంటు డాక్టరవడం ఆయనకు ఏ తరామూ నచ్చలేదు. "వాళ్ళిద్దర్నీ విదేశాలకు పంపి పెద్ద డిగ్రీల్లో స్పెషలైజ్ చేయించాలి. ఒక్క ఏడాదిలో తిరిగి వచ్చేస్తారు. వాళ్ళు వచ్చేవరకి ఈ వున్న కొంచెం ఆస్తి అమ్మేసి అత్యాధునిక వసతిసౌకర్యాలన్నీ వున్న హాస్పిటల్ కట్టిస్తాను. ఇద్దరికీ ఎలాగూ పెళ్ళయిపోతుంది. ఇక వాను అసలే పూర్ణ వంటిదని తేలా ఏముంది? ఇంతా కష్టపడేదెవరి కోసం? హాస్పిటల్ బాగా నడిస్తే ఇప్పుడు ఖర్చుపెట్టినదానికన్నా పదిరెట్లు సంపాదించుకుంటారు. వాళ్ళు తిరిగి వచ్చాకనే పెళ్ళి చేస్తే బాగుంటుంది. ఇదే ఉపవాసం పూర్తవ్వాలి. లేకపోతే ఈ దీక్ష, నిష్ఠ తప్పిపోతుంది. స్టడీటూర్ లా హనీమూన్ ట్రిప్ లాయి ఏడాదనుకున్నది వాళ్ళకి గొప్పవుతుంది. వాళ్ళు నా మాట కాదనరు." అని గుబురు మీసాల చాటున నవ్వుకున్నారు.

రఘురామయ్యగారు అనుకున్నారం జరిగింది. [illegible] వానునీ పూర్ణనీ పంపించి [illegible] పెట్టించారు.

ఢిల్లీ ఇంటర్వ్యూకి తనుకూడా వుండి తీసికెళ్ళారు. పాస్ పోర్టు వీసా అన్నీ ప్రయత్నించి [illegible] తెచ్చారు. వాళ్ళకి కావలసిన వస్తువులూ బట్టలూ తెప్పించడం శ్రద్ధతో ఆయనకు తీరికే లేకపోయింది. ఆ వృద్ధుని శ్రద్ధ, ఆరాటం చూస్తుంటే ఇద్దరికీ హృదయం ద్రవించి కళ్ళు

కమర్చాయి. అది గ్రహించి వారు నవ్వుతూ, 'ఏమ్మరోయ్! నన్ను ముసలాడి క్రింద జమ కట్టేస్తున్నట్లున్నారు? ఇది కాలి ఖానా చేసిన కాయకల్పం గుర్తుంచుకోండి. నా కన్నా ముందుగా మీరే ముసలాళ్ళవుతారు చూస్తూండండి!' అన్నారు తేలేస్తూ. ప్రయాణం రోజుల్లోకి వచ్చింది.

పూర్ణ 'సైకాలజీ' వాసు 'ఆర్థోపెడిక్స్' స్పెషలైజ్ చేయడానికి నిర్ణయించుకున్నారు. అదృష్టవశాత్తు ఇద్దరి ప్రొఫెసర్లు ఆస్ట్రేలియాలోనే వున్నారు. ఒకరు మెల్‌బోర్న్‌లో ఒకరు సిడ్నీలో వుండాలి కాని ఫరవాలేదు ఒకేచోట వుండే అవకాశం లేకపోయినా కావాలనుకున్నప్పుడు కలుసుకోవచ్చు. ఇద్దరూ వుంటారుగనుక మరి బెంగపడిపోనక్కర్లేదు. అందుకని ముగ్గురూ తృప్తిగానే వున్నారు.

కాని అనుకోకుండా ఏర్పడిన ఖాళీలో వాసుని సివిల్ సర్జనుగా ప్రమోట్ చేస్తూ, మరో సంవత్సరం వరకు దేశాన్ని వదలడానికి వీల్లేదని' ప్రభుత్వం ఆదేశించింది.

వాళ్ళకు వాసుకు ఇంత త్వరలో ప్రమోషన్ వచ్చినందుకు సంతోషించాలో, లేక విదేశప్రయాణం ఆగిపోయినందుకు విచారించాలో తెలియలేదు. మొత్తానికి ఉత్సాహం తగ్గిపోయింది.

పూర్ణ నాకు భయంలేనీ, ఒంటరిగా వుండలేనని, వచ్చే సంవత్సరమే వాసుతో కలిసి వెళ్తానని మొండికేసింది. రఘురామయ్యగారికి, వాసుకి పూర్ణని బలవంతం చేసి ఒంటరిగా పంపడం బాధగా వున్నా కర్తవ్యం ముందుకు తోసింది.

వాసు, "పూర్ణా! నా మాటవిను. ఇంత ప్రయత్నం చేశాక ఏకారణం చెప్పి నేను వెళ్ళకపోయినా ఈ ఛాన్స్ రావడమే కుదరదు. నీకు తెలియనిదేముంది? ఎంత కష్టపడి ప్రయత్నించాము? ఇప్పుడు వద్దని తిరస్కరిస్తే ఈ అవకాశం మళ్ళీ రానే రాదు. ఏడాది ఎంతలో తిరిగి వస్తుంది? మన కాలనీవాళ్ళు, పరిచితులు ఎంతమంది లేరు? నీవు పరిస్థితులు అర్థం చేసుకో. మరీ పసిదానిలా మారాం చేయకు" అని అన్నాడు.

రఘురామయ్యగారికి పూర్ణను మాత్రమే పంపడం నిజానికి అసలిష్టం లేదు. వాసు వెళ్ళడంలేదని పూర్ణని మానిపించడం అయిన అంతరాత్మ ఒప్పుకోలేదు. "ఒకే ఒక్కసారి లభించే ఈ అవకాశం పూర్ణకు లేకుండా చేయకూడదు. చిన్నతనం వల్ల, భయంవల్ల వెళ్ళనని అంటున్న పూర్ణని తను ఆమోదించకూడదు. తరువాత ఆ పిల్లే విచారించవచ్చు. తన ప్రేమ పూర్ణ భవిష్యత్తుకు ఏ విధంగా ఆటంకపరచకూడదు. ఏనాడైనా తన మనస్సే తనని ఎత్తిపొడిచి 'పూర్ణను నయానో భయానో చెప్పి ఎందుకు పంపలేదు? అదే వాసైతే వూరుకునేవాడివా?' అని అడిగితే తను సమాధానం చెప్పలేని దుస్థితిలో వుండకూడదు. 'ఇద్దర్నీ ఒక్కలా చూశాను' అని గుండెమీద చెయివేసుకుని తన చెల్లెలికి చెప్పగల ధీమా తను కోల్పోకూడదు. ఎలాగైనా పూర్ణ వెళ్ళవలసిందే" అని నిర్ణయించుకున్నారు.

మొత్తానికి ఎలాగైతేం పూర్ణను ఒప్పించగలిగారు. పితృసమానుడూ, గురువూ, ప్రియమిత్రుడూ, ఆత్మబంధువూ అయిన రఘురామయ్యగారి పాదాలకు వంగి నమస్కరించింది.

అత్యంత సన్నిహితుడూ, ప్రియతముడూ అయిన వాసు గుండెల మీద వాలి బావురుమంది. వాసు వాత్సల్యంతో, ప్రేమతో పూర్ణను గుండెలకు హత్తుకొని మరీ మరీ ముద్దుపెట్టుకున్నాడు. ఆ పరిష్వంగంలో ఉద్రేకమూ, ఇంద్రియ చాంచల్యము, తమకము లేవు. అంతులేని మమత, ఆత్మీయత, స్నిగ్ధమూ మధురమూ అయిన స్నేహం

త్తున్నాయి. దీనంగా, దిగులుగా వున్న పూర్ణను తీసుకొని విమానం ఎగిరిపోయింది.

పూర్ణ లేని ఇంట్లో మవలదం వారికి ఎంతో కష్టమైపోయింది. ఎవరికి వారు బాధను అణచుకొని, నిగ్రహించుకొని కాలం నెట్టినా గాని పూర్ణ వుత్తరాలు కొంతవరకు తృప్తి కలిగించేవి.

పూర్ణ విక్టోరియా లోని విన్సెంట్స్ హాస్పిటల్లో అనరరీ అసిస్టెంట్‌గా జాయిన్ అయింది. గైనకాలజీ ప్రొఫెసరు మిస్టర్ బ్రూక్‌కి పూర్ణ చూడగానే నచ్చింది. సన్నగా తెల్లగా పొడవైన శరీరం కాస్త పొట్టిగా వుం హారేళ్ళ పిల్లల కన్న పూర్ణ పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిందని ఆయనకు చాలా ఆశ్చర్యం వేసింది. ఇంత దూరం తనదగ్గర చదువుకోటానికి వచ్చిన ఆ అమాయకపు ఇండియన్ గర్ల్‌ని చూడగానే ఆయనకు అంతులేని పితృవాత్సల్యం కలిగింది. పూర్ణ కూడా ఏర్పడిన ఈ పరిచయాన్ని ఆయన అలా నిల్పుకోగలిగాడు. పూర్ణ విషయంలో ఎంతో శ్రద్ధ చూపుతూ ఆమె భయాన్ని సంకోచాన్ని తొలగించాడు.

పూర్ణతోపాటు మిస్టర్ బ్రూక్ దగ్గర పరిశోధకులుగురు సైంటిస్ట్స్ వున్నారు. వాళ్ళల్లో మిస్టర్ స్మిత్ మంచి చలాకీ అయినవాడు. అందరితో నవ్వుతూ, హుషారుగా వుండేవాడు. పూర్ణతో చనువుగా స్నేహంగా మాట్లాడేవాడు. పూర్ణకు ఏ అవసరం కలిగినా సాయం చేసేవాడు. అక్కడి హాస్పిటల్ పద్ధతులు, తీరుతెన్నులు పూర్ణకు చెప్తుండేవాడు.

రెండు మూడు నెలలు జరిగేసరికి పూర్ణకు క్రొత్త భయం మాయమై

మయ్యాయి. బాగా స్థిరపడి పోయింది. పరిచయస్థులు ఏర్పడారు. మాలీ, పూర్ణా మంచి స్నేహితులయ్యారు. మాలీ, పూర్ణను ఇండియా గురించి, ఇండియన్ హాస్పిటల్స్ గురించి అంతులేని ప్రశ్నలు వేస్తూ కుతూహలంగా వినేవాడు. పూర్ణ సమాధానాలు చెప్తూ అదొక రకమైన హాయి ననుభవించేది.

మాలీ ఎంతకష్టమైనా, ఎన్ని గంటల తరబడైనా సరే విసుగూ విరామం లేకుండా ఉషారుగా చేసేవాడు. అలుపూ, చిరాకూ అతనికి లేవేమో ననిపించేది పూర్ణకి. ప్రొఫెసర్కు మాలీ అంటే చాలా ఇష్టం. హాస్పిటల్ విషయాలన్నిట్లో మాలీ సలహా అడిగేవాడు 'మై రైట్ హాండ్' అని గర్వంగా చెప్పుకునేవాడు.


హాస్పిటల్ సమయంలో పూర్ణని ఒక్క నిమిషం వృథా చేయనిచ్చేవాడు కాదు మాలీ. 'ఇంత దూరం వేస్టు చేయడానికి వచ్చేవా?' అని లాక్కెళ్ళిపోయేవాడు. పూర్ణకు మొదట్లో చిరాకువేసినా మాలీ నిష్కల్మషమైన హృదయానికి, స్నేహానికి తలవంచక తప్పలేదు. ఏ క్రొత్తరకమైన కేస్ వచ్చినా విధిగా పూర్ణ వుండాల్సి వచ్చేది. పూర్ణ ఎప్పుడైనా అలసిపోయి వెనకాడితే మాలీ ఏమాత్రం లెక్కచేయకుండా ప్రొఫెసర్ కన్నా ఎక్కువగా విసుక్కునేవాడు. పైగా 'ఇలా ఇండి

[illegible]

యాకు వెళ్ళాక మాలీ అనే దయ్యం నాకేం నేర్పలేదు, నాకే హెల్ప్ ఇవ్వలేదు అని చెప్తావు దానికి నేను ఒప్పుకోను' అనేవాడు. అతని మాటలకి పూర్ణ మనస్సు ఆర్ద్రమయ్యేది.

పూర్ణకి తెలియకుండానే మాలీ ఆమె హృదయంలో చాలా చోటు చేసుకున్నాడు. హాస్పిటల్ అవర్స్ అయిపోగానే ఇద్దరూ కలిసి సిటీలో మాట్లాడుకుంటూ గడిపేవారు. వీక్ ఎండ్స్ లో పూర్ణని అక్కడికి ఇక్కడికి తిప్పేవాడు. కాని ఏనాడూ తొందరపడి హద్దులు మీరేవాడు కాదు. విదేశీయులకి నైతికవిలువలు కాస్త తక్కువేమో' అనే పూర్ణ భయాన్ని ఎగరగొట్టేశాడు. అతను ఎంతో ప్రేమగా తియ్యగా పూర్ణ చేతులు నిమురుతూ మాట్లాడేవాడు కాని హాస్పిటల్లో అడుగు పెట్టగానే మనిషే మారి పోయేవాడు. కేవలం ఆపరేషన్స్, పేషంట్స్, సబ్జెక్టు ఇవే మాట్లాడేవాడు. ఆ క్రమశిక్షణ, నిగ్రహం పూర్ణకెంతో నచ్చాయి. అవే మాలీ పట్ల ఆరాధన కలగజేశాయి.

మాలీ అందమైనవాడు. పొడుగు ఎత్తు, పలచగా లావూ, బంగారు రంగు జుట్టు క్రాఫు, నీలాకాశం ఎగ లుగుతూన్నట్లుండే చురుకైన చిన్న కళ్ళూ— తీవిగా హుందాగా వుంటాడు. పూర్ణకళ్ళు అతనిపాల్లో


కొత్త
సూపర్
సర్ఫ్
అత్యంత
అమిత తెల్లగా
ఉతుకుతుంది
NEW SUPER SURF
FOR SUPER WHITENESS
సూపర్ సర్ఫ్ అత్యధిక ఉతికే శక్తిని కలిగియున్నది! అది ఎక్కువగా మాసిన బట్టలనైనా అత్యంత తెల్లగా చేస్తుంది. తెలుపుచేసే
నేడే సూపర్ సర్ఫ్ కొనండి.
హిందుస్థాన్ లివర్ వారి విశిష్టమైన ఉత్పత్తి

మాజీమీదనుండి తిరిగి రాలేక పోయింది! మాజీని చూడకుండా మాట్లాడకుండా వుండలేని స్థితికి వచ్చింది పూర్ణ. కానీ పూర్ణ అంతరాంతరాల్లో ఏదో పిడలాంటి భయం సంకోచం ఎప్పుడూ పీడిస్తూ వుండేది.

పూర్ణ మనస్సిమితం పూర్తిగా కోల్పోయింది. నిరంతరం ఎడతెగని ఆలోచనలు ఆమెను చిత్రహింస పెట్టసాగాయి. మస్తిష్కం బద్దలైపోతున్నట్లనిపించేది. ఈ చిక్కుముడి ఎలా విడుతుంది? భవిష్యత్తులో ఏమవనున్నది? ఎలా? ఏం చెయ్యాలి?" అని దిగులుపడుతూండేది.

మాజీ ఆరోజెందుకో ప్రతి పనిలో ప్రతి మాటలో ఏదో తొందర పడుతున్నాడు. అనవసపు విషయాలు కూడా నవ్వుతూ మాటిమాటికీ పూర్ణనంటిస్తూ ఆమె చెయ్యి నొక్కి వదిలేస్తూ వున్నాడు పూర్ణ గమనించింది, అతని వరస యేమిటో అడగలేకుండా వూరుకుంది. మాజీ వున్నట్టుండి పూర్ణ పొదవి పట్టుకొని గుండెలకానించుకొని గాఢంగా చుంబించాడు. పూర్ణ చెప్పలేని పరవశత్వంలో మునిగిపోయి మాజీని పెనవేసుకుంది.

మాజీ, "డియర్, ఐ లవ్ యూ" అన్నాడు మత్తుగా పూర్ణను అలాగే పట్టుకొని.

పూర్ణ, సిగ్గుతో తలవంచుకొని మాజీని విడిపించుకొని దూరంగా కూర్చుంది.

మాజీ పూర్ణ దగ్గరగా జరుగుకొని కూర్చుంటూ చెప్పు, అలా నేనంటే నీ కిష్టమేనా? నీవు నాకు ప్రాణం. నిన్ను చూసిన క్షణం నుంచి నిన్ను ప్రేమిస్తున్నాను. ఇన్నాళ్ళూ నీతో చెప్పలేకపోయాను. ఇక చెప్పకుండా వుండలేను. మాట్లాడు అలా!" అని అన్నాడు.

మొట్టమొదటిసారిగా మగవాడి నోటినుండి వచ్చిన ప్రేమ సంభాషణ వింటున్న పూర్ణ చెవులు ఎంతో మధురంగా వినిపించాయి. ప్రేమించిన ప్రియుని మాటలు ఎవరికి ప్రియంగా వుండవు.

పూర్ణ బిడియంగా కొంత టైమ్ ఇవ్వమని కోరింది.


"అలాగే జానా! నీవు కోరినంత టైమ్ తీసుకో - కాని నాకు మాత్రం ... అన్నాడు ... తూ. మాజీ ... వెళ్ళిపోయాడు.

పూర్ణ అలాగే కూర్చుని ఆలోచించసాగింది.

"నాలో ఇంతవరకు ఎన్నడూ లేని సంచలనం, ఆలోచనలు రేగనేలేదు. ఈ మాజీని చూశాకనే నా మనస్సు ఏదో లోకాల్లో విహరిస్తూంది. ఆ ఆలింగనంలో ఎంతటి స్పందనవుంది? ఆ స్పర్శ ఎంత హాయిగా వుంది!

ఇదో క్రొత్త అనుభూతి. నా మనసుని అనేకసార్లు ముట్టుకుంది. ప్రక్కన కూర్చుని కబుర్లు చెప్పేది. కాని ఏనాడూ ఇలాంటి ఉద్విగ్నత, ఉద్రేకం కలుగనే లేదు. అదో ప్రశాంత సరోవరం లాంటిదైతే ఇదో తరకలు వేసే సెలయేరులాంటిది.

బావను చేపట్టి సూశీని వదులుకోవాలి సూశీని వదులుకొని తను బ్రతకలేదు. సూశీని చేసుకొని బావకు దూరమవ్వాలి. బావను చిన్నబుచ్చడం తనకు చేతకాదు.



ఎలా ఈ సమస్య పరిష్కార మయ్యేది?

బావా, తనూ అనేకసార్లు ఒంటరిగా షికార్లకెళ్ళేవారు. పిక్చర్లకు వెళ్ళేవారు. మాలో ఒక్కసారన్నా అలాంటి భావనా, అలాంటి కోరికా కలగనే లేదు. బావ కళ్ళల్లో సూశీ కళ్ళల్లో కనబడే భావమేదీ కనబడదు. తమ మధ్య ఎన్నడూ ప్రేమ, పెళ్ళి ప్రస్తావనే వచ్చేది కాదు కాని ఇద్దరిమధ్య కావలసినంత అన్యోన్యత, అభిమానం వున్నాయి. ఒక్క ఇంట్లో ఒక్క పరివారంలో పెరిగిన మా మధ్య అన్నా చెల్లెళ్ళ అనురాగమేగాని భార్యాభర్తల ప్రేమ పెరగలేదు. కాంక్ష, వ్యామోహం ఎన్నడూ ఏర్పడలేదు కాని ఈ సూశీని చూస్తుంటే ఎప్పుడూ అతనిదగ్గరే, అతన్ని ముట్టుకుంటూ, అతనిమాటలు వింటూ వుండాలని, ఇంకా ఏదో యేదో అనిపిస్తూంటుంది. నా మనసు, సూశీ కన్నా ఏవిధంగా తక్కువ కాదు. కాని ప్రేమకు ఎక్కువ తక్కువల ప్రమేయం లేదు

ఇప్పుడు నా కర్తవ్యమేమిటి? ఎవర్ని స్వీకరించి ఎవర్ని కాదనాలి? బావను చేసుకోకపోతే మామయ్య ఏమనుకుంటాడో? బాధ పడరేమో? ఏమో- ఎవరినన్నా త్రోసి వేయగలను గాని మామయ్యనా? వీల్లేదు - మామయ్య కించిత్తు అసం

వృత్తి [illegible] తను [illegible] మామయ్య మానవాళికుడు. అది తన నిశ్చితాభిప్రాయం. నేను కాక పోతే మామయ్యకు కొడుకే దొర కదా? మామయ్యకు నా మనస్సు చెప్పే అర్థం [illegible]నుకోరా? అసలు అలా [illegible] తేన [illegible] మొండి పట్టు [illegible] [illegible]గు [illegible] ఏతి [illegible] ఉద్దేశ్యాలు ఎలా వున్నాయో నా గురించి ఏవో ఊహల్లో ఊగడం లేదు కదా? వాళ్ళిద్దరూ ఏకమై తమ [illegible] రాలను, ద[illegible], [illegible] చేతి [illegible] జంకు [illegible] భావిసే [illegible] తను ముఖంగా [illegible] తిరిగి చూడకపోతే [illegible] బాధ లేదు - ప్రపంచంలో నా వాళ్ళు అనుకొనే వాళ్ళు వాళ్ళిద్దరే. వాళ్ళు దూరమయితే తను సహించలేదు. కాని [illegible] [illegible]

అందుకే తన నూరేళ్ళ జీవితం [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] శాశ్వత జీవిత [illegible] రక్షించు అని [illegible]. ఇదంతా [illegible] నిర్ణయించుకోలేక [illegible] పోయింది పూర్ణ.

పూర్ణ [illegible] లేకా, [illegible] బాధ పడింది. సూజీకి పూర్ణ మనస్సులోని అలకల్లోలం ఏం తెలుసు? మామూలుగా ప్రేమగా పూర్ణే తన జీవితం అన్నట్లు వుంటున్నాడు.

మరొకసారి లాన్లో కూర్చొని వున్నప్పుడు సూజీ పూర్ణ [illegible] పట్టుకొని ఆమె కళ్ళల్లోకి ప్రేమగా చూస్తూ "[illegible] నా డియర్ ఏం [illegible]యించావు? నీ నిర్ణయం [illegible] నా జీవితం ఆధారపడి వుంది. [illegible] కాదన్నావంటే [illegible] భరించలేను. [illegible] [illegible] [illegible] కాదు. ప్రపంచంలో అందరికన్నా [illegible] [illegible] అవుతాను" అన్నాడు.

పూర్ణ మౌనంగా సూజీ [illegible] [illegible] వుండిపోయింది.

సూజీ పూర్ణను తన [illegible] [illegible] [illegible] [illegible] తెలుసు. నీ భయం నాకు తెలుసు. [illegible] [illegible] విదేశాలకు [illegible] [illegible] దూరం [illegible] వెళ్ళి [illegible] పోదాము. [illegible] దేశమున్నా ఒక్కటే. ఏ దేశీయులకు సేవ చేసినా [illegible]. [illegible] వెనుక ఎలాంటి బాధ్యతలూ, బంధువులూ లేరు. వున్న వాళ్ళంతా స్నేహి

ంలే! వాళ్ళల్లో ముఖ్యమయిన దానివీ, ప్రియమైన దానివి నీవే గనుక నీ దగ్గర వుంటమే నాకిష్టం" అన్నాడు నవ్వుతూ.

పూర్ణ డెప్యుటేషన్ టైమ్ అయిపోవచ్చింది. ఇక త్వరలో ఇండియాకు వెళ్ళిపోవాలి.

సూజీ, పూర్ణ మౌనం ఇక సహించలేక పోయాడు. ఒకనాడు ఏదో ఒకటి తేల్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. పూర్ణ దిగులుగా శూన్యంలోకి చూస్తూ అపార్టుమెంటులో కూర్చునివుంది. పల్చని చెంపలు, పెదవులను సూచించె సన్నటి మొన తేలిన ముక్కు, చిన్నపెదాలు, తెలివిగా మెరిసే పెద్ద కళ్ళు, సన్నటి నడుమూ - సూజీలో నిగ్రహం సడలిపోయింది. వెనక నుంచి వచ్చి పూర్ణను రెండు చేతుల్తో గాఢంగా కౌగలించుకున్నాడు. ముందు ఉలిక్కిపడినా పూర్ణ సూజీ చేతుల్లో కరిగిపోతూ భుజంమీద వాలిపోయింది. సూజీ పూర్ణను మరింత దగ్గరగా తీసుకొని ముద్దుపెట్టుకున్నాడు. ఆ గాఢ కౌగిలిలోనే 'అనా, ఇలా ఎన్నాళ్ళు నన్ను దూరంగా వుంచి బాధ పెడ్తావు? ఈరోజు నిన్ను నా దాన్నిగా చేసుకొని పెండ్లి చేసుకుంటాను. లేకపోతే నీవు నామాట వినవు" అని ఉద్రేకంతో పూర్ణ పెదాలపై వంగబోయాడు.

కాబోయే ప్రమాదాన్ని వెంటనే గ్రహించిన పూర్ణ కెవ్వున అరుస్తూ దూరంగా జరిగిపోయింది. రెండు చేతులూ అడ్డంగా చాపుతూ, "వద్దు వద్దు సూజీ - ప్లీజ్, ఆవేశపడకు నాకు ఇండియాలోనే బెట్రోతల్ అయిపోయింది. నా భర్త డాక్టరు. నా కోసం ఎదురు చూస్తుంటాడు. మళ్ళీ అన్యాయం చేయను. నీవు నన్ను అవమానం చేశావా నేను యిక ఇండియాకు వెళ్ళను. మీ ఆస్ట్రేలియాలోనే నీ కళ్ళముందే చచ్చిపోతాను" అంది ఏడుస్తూ.

సూజీ షాక్ తగిలినట్లు నిశ్చేష్టుడయి చూస్తూ వుండి పోయాడు. ఎంతో సేపటికి తేరుకుని "ఐ యామ్ సారీ, వెరీ సారీ" అని గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు.

పూర్ణ అలాగే ఏడుస్తూ వుండిపోయింది తెల్లారి సూజీ మామూలుగా హాస్పిటల్కు వచ్చాడు. పూర్ణను విష్ కూడా చేశాడు. పూర్ణ సూజీలో మూర్తీభవించిన గాంభీర్యం, శాంతంచూసి లోలోన నిట్టూర్చింది.

ఏవో ఎంబసీ గొడవలొచ్చి పూర్ణ ప్రయాణం మరో నెల వాయిదా పడింది. అన్నాళ్ళూ సూజీ పూర్ణతో వెనకటి లాగే స్నేహంగానే వున్నాడు. ఏ మాత్రం కోపం లేదు. కానీ వెనకటి ప్రేమ సంభాషణలు మటుకు మానేశాడు.

ఆరోజు సాయంత్రమే పూర్ణిమాసం ఎక్కుతుంది. [illegible] [illegible] సాయాను పర్చుతూవుంది. అడుగుల [illegible] తల ఎత్తి "రా [illegible] [illegible]" అంది [illegible] వుగా [illegible] [illegible] [illegible].

[illegible] [illegible]ంగా వచ్చి [illegible] [illegible]డు

[illegible] అలా 7[illegible] [illegible]న్నావి [illegible] [illegible] [illegible] "[illegible] [illegible]" అన్నాడు.

ఏనాడూ పైకి రాకుండా [illegible] కున్న అభిమానం, ప్రేమ ఈనాడు పూర్ణను వివశం చేస్తున్నాయి. మాతి [illegible] [illegible] [illegible] కాలర్ [illegible] [illegible] మాతి [illegible] [illegible] [illegible]గలవా?" అంది.

మాతి [illegible] [illegible]కుంటూ "[illegible], [illegible] నేను ఎప్పుడో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నీవు [illegible] [illegible]

...దానివి. అందుకే నీవంటే నాకు జాలి. ఐ పిటీ యూ" అన్నాడు.

కాస్సేపు వూరుకుని ... పూర్ణ ముఖాన్ని చేతుల్లోకి తీసుకుంటూ, ముఖంలో ఏదో వెతుకుతున్నట్టు చూస్తూ "అనా నిజం చెప్పు ప్లీజ్- నన్ను మోసం చేయకుండా చెప్పు. నన్ను నీవు ప్రేమించావా లేదా? ప్లీజ్ చెప్పు. అబద్ధం మటుకు చెప్పకు" అన్నాడు.

పూర్ణ ఇక నిగ్రహించుకోలేక పోయింది. "సూజీ - ఐ ప్రామిస్ - నేను ఇంతవరకు ఎవ్వర్నీ నిన్ను ప్రేమించినట్టు ప్రేమించలేదు. ఇక ప్రేమించలేను కూడా. ఆ ప్రేమించే హృదయాన్ని నీ దగ్గరే వదిలేసి వెళ్తున్నాను. సూజీ - నన్ను నమ్ము, అంది ఏడుస్తూ, అతని వడిలో ఒరిగి పోయింది.

సూజీ "నాకు తెలుసు అనా నాకు తెలుసు - నీవు నన్ను ప్రేమించావని. ఆ మాట జాగ్రత్తగా నా హృదయంలో దాచుకుంటాను. ఒక స్మృతిగా గుర్తుంచుకుంటాను" అన్నాడు.

ఒడిలో పడి వెక్కి వెక్కి పడుతున్న పూర్ణ తల నిమురుతూ వుండిపోయాడు. చివరకు "రేపు అనా, నిన్ను ఏర్‌పోర్టువద్ద దింపుతాను" అన్నాడు.

ఏడ్చి ఏడ్చి అలసిపోయిన పూర్ణలో ఓ విధమైన శూన్యత ఏర్పడిపోయింది. మెల్లిగా తయారయి సూజీ చేయి పట్టుకొని ఏర్‌పోర్టు చేరుకుంది.

విమానం బయలుదేరే టైమ్ అయింది. సూజీ - పూర్ణ చెంప[illegible] ... గరం తోడి. "అనా - నన్ను ఎంగేజ్ ... నాడు నీకు ఇద్దామని ఇన్నాళ్ళనుంచి ఈ వుంగరం తీసుకో. సూజీ ... పోకు" అన్నాడు. ఆ ... తంగా ముద్దు పెట్టుకున్నాడు. సూజీ పెదాలు ... నీతమై ... ఆ ఉంగరాన్ని కళ్ళకద్దుకుంటూ విమానం ఎక్కింది పూర్ణ.

సూజీ నోరు ... తెరిగక "అనా" అని ఆప్యాయంగా ముద్దుగా "పూర్ణా" అని పిలిచే ఆ ... రాలు అన్నపూర్ణ ... ఎందుకలా ... ఆమెనలా పీడించిందో ఏ దుష్టశక్తి ఆమెనలా శపించిందో ఏ భగవంతుడు కల్పించిన ఆ సదవకాశాన్ని ఎందుకు జారవిడిచిందో జీవితంలో ఒకే ఒక్కసారి తొంగిచూసే అదృష్టదేవతను ఎందుకలా తోసివేసిందో — ఏమో ఎవరు చెప్పగలరు ఏది ఎండమావో - ఏది చల్లని నీడనిచ్చే ఆశ్రయమో తెలుసుకోలేకపోయింది పాపం పూర్ణ. విధి వంచితురాలు.

అంతులేని మానసిక వ్యథతో, దిగులుతో, పీక్కుపోయిన ముఖంతో దిగిన పూర్ణను రఘురామయ్యగారు


గాని వానుగాని వచ్చి ఎదుర్కోలేదు. పూర్ణ టాక్సీలో ఇల్లు చేరుకుంది.

ఇంట్లో వాకిలి కెదురుగా రఘురామయ్యగారి లైఫ్ సైజు ఫోటో పూలదండతో వ్రేలాడుతూ కనబడింది. పూర్ణ అదిరిపడి గొల్లుమంది. ఏడ్చి ఏడ్చి కళ్ళల్లో ఏడుపు ఇగిరిపోయింది. మనస్సులో దుఃఖం, వెల్తి ఏమీ తగ్గలేదు. కాలమే మాన్పగలగాలి ఆమె గాయాన్ని విచారాన్ని. మామయ్య చనిపోయాడన్న మాట ఆమె నమ్మనే లేకపోయింది.

ఇంటి నౌకరు ఏడుస్తున్న పూర్ణను చూసి కళ్ళనిండా నీళ్ళు పెట్టుకుంటూ ఓ కవరు ఆమె చేతిలో పెట్టాడు. పూర్ణ వణుకుతున్న చేతులతో కవరు విప్పింది. దానిలో -

పూర్ణా,

నిన్ను సంతోషంగా సాగనంపాము గాని మళ్ళీ ఆనందంగా ఆహ్వానించలేక పోయాము. నీవు ఎంత బాధ పడుతున్నావో నాకు తెలుసు. అందులో ఒకరు స్వర్గానికి వెళ్ళిపోయారు. మిగిలివున్న నేను కొన్నివేల మైళ్ళ దూరంలో వున్నాను. నీ కోసం ఎంతో ఎదురు చూశాను పూర్ణా. ఏదో ఎంబసీ గొడవ మూలాన నా ప్రయాణం ఆగిపోయిందని చెప్పారు. నీవు వచ్చే వరకూ ఇక్కడే వుండాలని, నిన్ను చూడాలని ఎంతో ప్రయత్నం చేసినా లాభంలేక పోయింది. నిన్ను



ఇంకొన్నాళ్ళకు వస్తావనగా నా ప్రయాణం ఖాయమయింది. నేను న్యూయార్క్ ప్రొఫెసరు డేవిడ్ దగ్గరకు వెళుతున్నాను. నా కూడా [illegible] తీసుకు వెళ్తున్నాను.

పూర్ణా, నీవు వెళ్ళిపోయాక మాకు దారి మతిపోయినంత పని అయింది. రోజులు గడుస్తు పాతబడుతూంది. ఇంతలో హఠాత్తుగా నాన్నగారికి హార్ట్ ఆటాక్ వచ్చి ఐదు నిముషాల్లో చనిపోయారు. నోరు తెరచి ఒక్క మాటన్నా మాట్లాడలేకపోయారు. నాన్నగారు వెళ్ళిపోయారు. నా పరిస్థితి ఊహించుకున్నా తలచుకుంటే బంధువులు చుట్టాలేరు. మన ముగ్గురమే ముగ్గురము నీవుదూరంగా వున్నావు. నాన్న అలా అయ్యారు. నేను ఏకాకినైపోయాను. పూర్ణా, ఆనాటి నా వేదన నేను వర్ణించలేను. మనస్సు [illegible] లాంటిది [illegible] నా మానసిక స్థితి నీ మనస్సు గ్రహిస్తుంది. ఎక్కడో ఒంటరిగా పరాయి దేశంలో వున్న నిన్ను కూడా బాధ పెట్టడం నాకు ఇష్టంలేక పోయింది. నీవు అక్కడ స్థిరపడ్డాక నీకు తెలిపినంత మాత్రాన కలిగే లాభంకన్నా నష్టమే ఎక్కువనుకొని ఏమీ వ్రాయలేదు. నన్ను క్షమించు.

నేను తిండి లేకుండా, నిద్ర లేకుండా వీధుల్లో పిచ్చివాడిలా తిరుగుతుండే వాడిని. అప్పుడు విమల - నేను తెలుసుకోలేకపోయాను—నన్ను ఆదుకొని [illegible] తన పిల్లాణ్ణి తల్లి లాలించినట్టు నన్ను [illegible]. ఓ స్నేహితురాలిగా, ఓ ప్రేయసిలా, ఓ సహధర్మచారిణిలా నన్ను ఓదార్చి, ప్రేమించి, [illegible] మనిషిగా చేసింది. నాకు ఆ స్థితిలో ఓ [illegible], ఓ [illegible], ఓ ఆధారం, ఓ చల్లనివడి, ప్రేమగా నిమిరే ఓ చెయ్యి, ఆప్యాయంగా హత్తుకునే ఓ గుండె ఎంతో అవసరమయ్యాయి. నేను అడక్కుండానే నా అవసరాలన్నీ విమల తీర్చింది. వాటిని శాశ్వతం చేసుకోమని నా ఆత్మ ఆదేశించింది. అందుకే విమలను ఏ ఆడంబరమూ లేకుండా పెళ్ళి చేసుకున్నాను.

పూర్ణా, నన్ను న[illegible] వు కడుపులో వాళ్ళుగా[illegible] మనకు పెళ్ళి చేశామనుకున్నారు. అది ఎలా [illegible] సభలో నీవు నాకు తాళిబొట్టుతో [illegible] అవమానం. నీవు నాకు ఎప్పుడూ అలాగే [illegible] కనబడేదానివి. నిను చూస్తుంటే నా కెలాంటి వికారాలూ కలిగేవి కావు. నీవు నా ప్రాణానివి నా మనస్సుకో మనస్సువి. అంతే కాని నా [illegible]గా నిన్ను ఊహించలేను. పూర్ణా, [illegible] మాటలతో [illegible] ఎందుకు [illegible], నేను యేనాడన్నా నాలోయే [illegible]గా కనిపించానా? నిజం నిర్మోహమాటంగా చెప్పు. నీవు అదే దృష్టితో నామీద ఆశ పెట్టుకొని వుంటే నన్ను క్షమించు. స్వచ్ఛమైన నీ కళ్ళల్లో, చల్లనైన నీ మనస్సులో భావి ప్రేమను నేను [illegible] నా దృష్టి [illegible] చేయలేకపోయాను. నా అంతరాత్మ నన్ను మోసం చేయదని తలుస్తాను. ఈ విషయం [illegible]గా [illegible] ఆలోచించుకొన్నాను. మళ్ళీ ఇప్పుడు యే తొందరగా, [illegible] వారు [illegible] అని [illegible]. కాని ఈ మాట వారితో చెప్పే అవకాశమే రాలేదు. వారి ఆశీర్వాదం కూడా తీసుకొని వుంటే మనకు మరింత తృప్తిగా వుండేది. [illegible] లేదు.

పూర్ణా, నీకు నచ్చినవాణ్ణి చూసుకొని పెళ్ళి చేసుకో. ఈ విషయంలో ఆలస్యం చేయకు. జీవితానికి పరిపూర్ణత వివాహం [illegible] లభిస్తుంది. నీవు నన్ను [illegible] దీవెనలు నీకు వుంటాయి. పూర్ణా [illegible] విమల నా [illegible]!! [illegible] "నా [illegible] వా" [illegible] సరే— మనోరమ [illegible] వచ్చి నీకు పెండ్లి చేస్తాను!!

పూర్ణా, [illegible] చిన్న నాటి నుండి మనిద్దరం [illegible] ఒకరికొకరు [illegible] లేవు. మరి నీవు [illegible]తో చెప్పకుండా ఎందుకు దాచుకున్నావు?

సూజీ ఎవరు? నాకు వ్రాస్తే నేను కోప్పడుతానని భయపడ్డావా? ప్రియమైన ఓ సిస్టర్ పూర్ణా, నిన్ను నేను ఏ విషయానికి కోప్పడను - బాధ పెట్టను. నాకు దేవుడు మిగిల్చిన ఆప్తబాంధవివి నీవు ఒక్కత్తెవే. నీ ముఖం, నీ సహనం, నీ తృప్తి తప్పా నాకు కావాల్సినది లేదు. నీవు అనవసరంగా దేవాలతో మనస్సు సంక్షోభపెట్టుకోకు. అది నాకెంతో కష్టం కలిగిస్తుంది. పూర్ణా! సూజీ వట్టి స్నేహితురాలేనా ప్రేమి కూడా? ప్రేమిస్తుందే అయితే ఆ ప్రేమను సఫలం చేయడానికి నీ వంతు యేదైనా సాయం చేయగలిగితే చాలా సంతోషిస్తాను, పూర్ణా. విషయం వ్రాయి, సూజీగురించి ఢిల్లీలోవున్న మోహన్ ఒకసారి రాశాడు.

పూర్ణా, మన నాన్న ఆస్తికి, డబ్బుకి సంబంధించిన కాగితాలు, వివరాలు అన్నీ బ్యాంక్ లాకర్‌లో పెట్టాను. తాళం విమల నాన్నగారి దగ్గరవుంది. తీసుకో. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకో. మరి వుంటాను. జవాబు వెంటనే వ్రాయి.

పూర్ణ ఉత్తరం చదివి దీర్ఘంగా నిట్టూర్చింది. అందులో విషయాలు పూర్ణకు చిత్రమైన మనశ్శాంతిని కలిగించాయి. ఏ విషయానికి పూర్ణ తల పగులగొట్టుకుని ఆ వ్రతకాండాన్ని వదిలివేసిందో ఆ విషయానే నాకు తేలిగ్గా, తెలివిగా పరిష్కరించాడు. ఎవరి అదృష్టం వాళ్ళవెంటే వుంటుంది.

రఘురామయ్యగారికి మాధవయ్య అని ఓ స్నేహితుడు వున్నాడు. అతను ఏదో కంపెనీలో అకౌంటెంట్. ఆయన రెండవ కూతురే విమల. అప్పుడప్పుడూ పూర్ణా, వాళ్ళు దగ్గరకు వస్తుండేది. స్కూల్ ఫైనల్ చదువుతున్నది. చామనచాయగా, పొడవుగా, సన్నగా ఓ మోస్తరుగా వుంటుంది. మంచి మనస్సు కలదీ, మంచిదీ.

పూర్ణ మనస్సులో ఆ ముడి పెట్టుకోవాలని తాను ప్రయత్నం చేసి కృతకృత్యురాలు కాగలిగింది. ఓ విధమైన తృప్తి అనుభవించింది. ఓపిక వున్నంతవరకు, శరీరం అలసిపోయేవరకు హాస్పిటల్‌లో పని చేసేది. తరువాత నిద్రపోయేది. అలా కొన్ని రోజులు గడచిపోయాయి.

మధ్యలో ఒకటి రెండు సార్లు సూజీకి ఉత్తరం వ్రాస్తే సూజీని గురించి వ్రాస్తే అనే మనస్సు కొట్టుకుంది. కానీ ఏదో సంకోచం. ఎప్పుడూ అమెనావిధి చేయనేలేదు. మరో నెల తిరిగేసరికి సూజీ దగ్గర నుండి ఉత్తరం వచ్చింది. దానిలో ఇలా వుంది.

డియర్ అనా,

నీవు ఖాళీ చేసిపోయిన మనస్సు

ఎన్నాళ్ళు ఖాళీగా వుంచి జీవితాన్ని భారంగా గడపగలను? అందుకని ఒక అనాథని పెండ్లి చేసుకున్నాను నీలా ప్రేమించి నిర్లక్ష్యం చేయలేక పోయినా, నీలా దూరంగా నెట్టేసి పోదని ఆశిస్తాను. డాక్టర్ వాసుకి, నీకు నా శుభాకాంక్షలు.


నీ సూజీ.

ఇక ఆ అధ్యాయం కూడా ముగిసి పోయింది. పూర్ణ మనస్సులోని తెరలు శాశ్వతంగా మూయబడి పోయినై. ఆ హృదయంలో స్పందన అనుభూతి పూర్తిగా మాయమయి పోయాయి. మిగిలిందల్లా కేవలం యాంత్రికంగా పనిచేసే గుండె మాత్రం వున్నట్లు డాక్టరు అన్నపూర్ణ మాత్రమే.

పూర్ణ పూర్తిగా రోగులు, రోగాలకే అంకితమైపోయింది. సేవ చేయడం, వైద్యం చేయడం ఇదే జీవితమైపోయింది. ప్రమోషన్ కూడా త్వరలోనే వచ్చింది.

ఏడాదికి తిరిగి వస్తాడనుకున్న వాసు రెండేళ్ళకు వచ్చాడు. పూర్ణని చూసి ఆశ్చర్యపోయాడు. ఆ పెద్ద మనిషి తరహాగా గాంభీర్యం చూసి చకితుడయ్యాడు. పూర్ణ పదేళ్ళు ఎక్కువైనట్లు కనిపించింది. "పెళ్ళి చేసుకో పూర్ణా" అని చెప్పాలనిపించి సంకోచించాడు. చివరకు వుండబట్టలేక "పూర్ణా, ఎందుకిలా మారి పోయావు? ఇలా మరమనిషిలా తయారయావేం? పెళ్ళి చేసుకోవా?" అని ప్రాధేయపడ్డాడు.

పూర్ణ చిన్నగా నవ్వుతూ, "నాకేం బావా! బాగానే వున్నానే. పెండ్లి కాక తెల్లబడటం నా తప్పా! పని చేయవద్దా? డ్యూటీ తప్పుతుందా? నాకు పెళ్ళి ఇష్టంలేదు బావా. నాకిలా వుండటమే బావుంది" అంది.



వాసు దెబ్బ తిన్నవాడిలా, "అదేం పూర్ణా అలా నిర్ణయించుకున్నావు! నాతో నిజం చెప్పు నీవు ఏం చెప్పినా భరించగలను. నేను విమలను చేసుకొని నీకు అన్యాయం చేయలేదు కదా! చెప్పు పూర్ణా!" అన్నాడు బొంగురు పోయిన గొంతుకతో.

పూర్ణ కంగారుగా వాసు చేతులు పట్టుకుంటూ ఆతృత స్వరంతో "లేదు బావా లేదు అలా ఎప్పుడూ అనుకోకు నీవు విమలను చేసుకొని నాకెంతో శాంతి కలిగించావు. నీవు నా అన్నవి. నేను నీ చెల్లెల్ని. ఇది ఏనాడో నిర్ణయమైపోయింది" అంది.

వాసు, పూర్ణను ఎంతో బ్రతిమాలి కోప్పడి, వినుక్కొని గూడా వివాహానికి వప్పించలేకపోయాడు. పూర్ణ చివరకు నవ్వుతూ, "నాకు పెళ్ళి చేసుకోవాలని వున్నప్పుడు నీకు చెప్తాలే బావా, నీవె నా పెళ్ళి చేసి బాధ్యత తీర్చుకుందువుగాని అప్పటి వరకు నా బ్రతుకు నీ ఋణాలమీద కొద్దిగా వుండనీయి. నీవు మోయగలవు అల్లాగైనా ఇండియాని ఇక్కడే వుండవున్న పూర్ణనీ మరువలేవు" అంది.

వాసు తిరిగి అమెరికా వెళ్ళిపోయాడు. అక్కడే ఉద్యోగం సంపాదించాడు. కొంతకాలం అక్కడే వుండటానికి నిర్ణయించుకున్నాడు.

కాలం ఎవ్వరికోసం ఆగకుండా రెపరెప లాడుతూ ఎగిరిపోయింది.

పూర్ణ గైనకాలజీ ప్రొఫెసరయింది. ఎంతులేని పేరు ప్రతిష్టలు సంపాదించుకొంది. ఆమె మంచితనానికి, సేవా నిరతికి అంతా ఆశ్చర్యపడే వారు. నిదానం, శాంతం, ప్రేమ, సహృదయత తొణికిసలాడుతూ వుండేవి ఆమెతో మాటాడితే బాలు సగం జబ్బు తగ్గిపోతుందని అనే వారు రోగులు. ఆమె చల్లని స్పర్శ తగిలితే బాలు రోగాలు మాయమయి పోయాయి అనుకునేవారు. పేద, గొప్ప తేడా లేకుండా అక్కచెల్లెళ్లా వైద్యం చేసే గొప్ప కృతజ్ఞత పొందిన స్త్రీల సౌందర్య మూర్తులుగా పెట్టింది. మృత్యు ముఖంలోకి అడుగు పెట్టిన వారి కెందరికో ప్రాణం పోయ గలిగింది. భయంకరమైన వ్యాధుల నెన్నిటినో ఎదుర్కొని జయించి రోగులను రక్షించగలిగింది. ముఖ్యంగా స్త్రీల పాలిట కల్పతరువుగా నిలిచింది. ఎటువంటి వారికైనా పూర్ణ వైద్యం, సేవ అందుబాటులో వుండేవి. సంతోషంగా నవ్వించే డాక్టర్ల కంటే తీసుకునేది కాదు భగవంతుడు ఆమెకు అవసరం కంటె చాలా ఎక్కువే ఇచ్చాడు. కాని ఎందుకో ఆమె మృదు స్వభావం వల్ల, తన స్టాఫ్ని గాని, పేషెంట్సని గాని పరుష్టంగా ఎన్నడూ మాట్లాడేది కాదు.

చిన్ననగతో, భుజాల నిండుగా కప్పుకొని మాయని చిరునవ్వుతో, ప్రశాంతంగా, నెమ్మదిగా నడచి వచ్చే ఆమె రూపు ప్రతివాళ్ళను భక్తితో, గౌరవంతో, ప్రేమతో నమస్కరించేలా చేసేది. ఆరోగ్యం పొందిన ఎంతమంది దీపం వెలిగించి పూర్ణను తలచుకొనే వారో?! కోపం, విసుగు, చిరాకు అనేవి ఈమెకు భగవంతుడు ఇవ్వడం మరచి పోయాడా అని అనుకునేవారు.

అవును, స్నేహితులు పూర్ణను చూసి బాధపడేవారు. ఇంతటి మంచి మనస్సు, అందం, విజ్ఞానం, సంపద వున్న ఈమెకు పెళ్ళి కాలేదా? ఇంత చల్లని హృదయంలో అనురాగాలు, రాగ విరాగాలు ఉద్భవమైనాయా? ఇంత వయస్సు వచ్చినా పెండ్లిమీద మనస్సు లేకుండా, సంసార వాంఛ లేకుండా ఎలా వుంది? ప్రకృతి విరుద్ధంగా ఈమె ఎలా బ్రతుకు తుంది? పాపం! ఎంత కష్టం అనుకోనేం? ఎలాంటి మనస్సైతేనేం? భగవంతుడు చిన్న లోపం చేశాడు అని. పోయి ఇంటికి వచ్చిన ఆమెకు ఓ ప్రేమ పూరితమైన హృదయం, ఓ చల్లని మాట చెప్పి, ఆదరించే వారు లేరు కదా! జీతం తీసుకొని పనిచేసే వారెంతమంది వుంటేం మాత్రం ఏముంటుంది? అని అనుకునేవారు.

ఇలాంటి విమర్శలకు, సాను భూతికి అతీతంగా పూర్ణ నిశ్చలంగా నిలిచిపోయింది. ఆమెకు ఏ విష యంలో ప్రతిఫలాపేక్ష లేదు. శక్తి వంచన లేకుండా పీడిత మానవాళికి సేవ చేయడమే ఆమె ఆదర్శం. అలాగే రాగద్వేషాల[illegible] అందనంత అతీతం[illegible] ఉన్నత స్థాయిలో రోజులు గడుపు[illegible]. [illegible] ప్రాణ స్నేహితులైనా ఆమె మనస్సులో ఏముందో తె[illegible]లేకపోయారు.

అనేక [illegible] కాలెండర్లు మారి పోయాయి. [illegible] చేసిన నిరం[illegible] పూర్ణ [illegible] కాలం [illegible] ఆరోగ్యం ఆమె [illegible] ఎన్నో [illegible] పరీక్షలు అన్నీ [illegible] నిపుణులు గాల్ స్టోన్స్ [illegible] ఉన్నారు. ఆ నెప్పి [illegible] బాధలో [illegible] తీసి [illegible] పోయేది. ఆమె [illegible] [illegible] [illegible] [illegible] ప్రేమగా తుడి [illegible] [illegible] ఎన్నో [illegible] కట్టుకొని పోయిన ఆమె [illegible] మేఘాల్లా [illegible]. [illegible] తెలియకుండా తుడి చేసు కునేది

హాస్పిటల్ కు వెళ్ళి పని చేయసా[illegible] ఆమె శక్తి మించిపోయింది. ఉద్యో గానికి రిజిగ్నేషన్ ఇచ్చేసి ప్రశాంత [illegible] పొందిన నర్సింగ్ హోమ్ లో చేరింది. వందలకు మించిన ఆర్త మానవుల సానుభూతి [illegible] శక్తి లేక [illegible] ప్రతిమాలి [illegible] ఎప్పటికీ రావద్దని [illegible] సిద్ధమైన డాక్టర్లు [illegible] పూర్తి [illegible] గాల్ స్టోన్స్ తీసి వేయడానికి [illegible] పూర్తి [illegible] డాక్టర్ దయగల నర్సు [illegible] చేశారు.

ఒకరోజు నెప్పి తీవ్రంగా వచ్చింది. కాస్త [illegible] ప్రతిమాలి [illegible], నెప్పి [illegible] కోసం మంచానికి [illegible] వ్రాయడం మొదలు పెట్టింది.

నర్స్ [illegible] డిక్టేట్ చేయించు[illegible] [illegible] వ్రా[illegible].

పూర్తి [illegible] [illegible] సన్న[illegible] [illegible] 'కాదు [illegible], [illegible] ఇలాంటి లేఖ [illegible] జీవితంలో [illegible] సాధ[illegible] [illegible] వ్రా[illegible] ఇప్పటికే [illegible] చేశాను. [illegible] లేకుండా [illegible]

నర్స్ దుఃఖాన్ని ఆపుకొని [illegible] ఆవతలకు వెళ్ళిపోయింది.

ప్రియతమా, నాకీ,

ఎన్నో ఏళ్ళ తర వాత వి[illegible]

ఉత్తరం వ్రాస్తున్నాను. నిన్ను చూడక పోయినా నీవు వ్రాస్తున్న ప్రతి అక్షరం చదువుతూనే వున్నా.

మాజీ, నేను జ్ఞాపకం వున్నానా? మరచిపోయావా? టిమిడ్ ఇండియన్ గర్ల్ అనాని నీవు మరచిపోలేవు.

మాజీ డియర్, నీవు అనాకిచ్చిన ఉంగరం, నీ స్మృతి, నీ స్పర్శ, నీ మాటలు అన్నీ నా మనస్సులో భద్రంగా దాచుకున్నాను. నీ కౌగిలిలో పునీతమైన నా శరీరం మరి ఎన్నడూ కళంకితమవ్వలేదు. నీ కళ్ళల్లోకి చూసిన ఈ కళ్ళు మరి ఎవ్వర్నీ చూడలేదు. మాజీ! నేను దురదృష్టవంతురాల్ని - అంతకన్నా ఎక్కువ చెప్పలేను.

మాజీ! మరో పది రోజుల్లో నాకు కోలిసిస్టెక్టమీ చేస్తారు నాకెందుకో భయంగా వుంది. నేను బ్రతకనని నాకెవరో చెప్తున్నట్లుంది భావం. నాకు భయం లేదు మాజీ, కాని దిక్కు లేకుండా పోతానేమోనని నా భయం. నాదో కోరిక మాజీ, తీరుస్తావా? నా కోసం నేను ఎన్నడూ ఎవ్వర్నీ కోరలేదు. చివరకు భగవంతుణ్ణి కూడా అడగలేదు. నా మాజీ— నిన్ను అడుగుతున్నాను.

నా ప్రాణం నీ వడిలో, నీ చేతిలో, నీ స్పర్శలో, నీ కన్నీళ్ళల్లో కడుస్తూ పోవాలి మాజీ, అదే నా కోరిక. ఇన్నాళ్ళకు నాకీ చిత్రమైన కోరిక కలగడం ఆశ్చర్యమే కదూ? ముసలితనం ముంచుకు వస్తున్న మన మధ్య సానుభూతి తప్ప రాగానురాగాలు ఎలా వుంటాయి మాజీ!?

నొప్పి మళ్ళీ వస్తోంది. ఎక్కువగా రాయలేను. మాజీ వస్తావు కదూ? నీ కోసం ఆఖరి నిమిషం వరకు ఎదురు చూస్తుంటాను.

నీ అనా

ఉత్తరం పూర్తిచేసి పూర్ణ నర్స్‌ని పిలిచి "ఈ ఉత్తరం జాగ్రత్తగా త్వరగా పోస్టు చేయించు తల్లీ" అంది.

నర్స్ ఉత్తరం తీసుకొని గుడ్‌నైట్ చెప్పి వెళ్ళిపోయింది.

తెల్లవారి ఎనిమిది గంటలకు నర్స్ పూర్ణకు ప్రియమైన తెల్ల గులాబీల గుత్తి తీసుకొని నర్సింగ్ హోమ్‌లోకి ప్రవేశించింది.

ఛీఫ్ గదిలో డాక్టర్లందరూ చేరి విచారంగా వున్నారు. ఛీఫ్ కన్నీళ్లు తుడుచుకుంటూ "నర్స్, యువార్ అన్‌లక్కీ. ఆ దేవతకు సేవచేసే భాగ్యం మనకు లేదు. రాత్రి సడన్‌గా పర్‌ఫొరేషన్ అయి ఆమె శాశ్వతంగా కన్ను మూశాడు" అన్నాడు.

□

చిత్ర(వి)చిత్రాలు

స్వామి చిత్రానంద

"ముగ్గురు హంతకులు - ముప్ఫై హత్యలు" అనే హాస్యరస ప్రధాన, కంటి జరప భరిత చిత్రానికి తాను మాటలు రాయలేదనీ, తన పేరును దుర్వినియోగం చేసి, తన చిన్న పేరును నవ్వులపాలు చేస్తున్నారని ఒక కవి తెచ్చుకొచ్చిన అభియోగాన్ని చూసిన న్యాయమూర్తి తన్నుకున్నాడు. ఇంతవరకూ "ఈ కథ నాదంటే-నాది" అంటూ కేసులు పెట్టినవారేగాని, యిటువంటి కేసు రావడం యిదే ప్రథమం.

"సంభాషణలు ఎవరు రాశారు? వారిని ఎలా పట్టుకోవాలి? అనవసరంగా ఒకరి పేరును పాడుచేస్తున్న వారిని ఏం చేయాలి?" అని న్యాయమూర్తి బాధపడి, దోషిని పట్టుకుని దండించి తీరాలని నిర్ణయించుకున్నాడు


ఆ నిర్మాత దగ్గర్నుంచి స్క్రిప్టు తెప్పించారు. నిర్మాతలు సెన్సారు స్క్రిప్టు యిచ్చారు. అది టైపు చేయబడి వుంది. దీన్ని టైపు చేసిన అతన్ని—

"నీకు యిచ్చిన వ్రాతప్రతి ఏదీ?" అని అడిగారు. దాన్ని చూసిన న్యాయమూర్తి "దీన్ని రాసింది ఎవరు?" అన్నాడు.

"ఆ... నే..." అన్నాడు సహాయ దర్శకుడు.

"దీనికి మూలం వుందా?" అని గద్దించాడు న్యాయమూర్తి.

"ఉంది-" అని తీసుకొస్తూ వున్న



పాపు ప్రశ్నపత్రం చూపించాడు. దాన్ని పరిశీలించిన న్యాయమూర్తి—

"ఇది నీ రాతే — అవునా?" అన్నాడు అసిస్టెంట్ని.

"అవును. కాని—" అని ఏదో చెప్పబోయాడు.

"ఏమీ చెప్పక్కర్లేదు. సంభాషణలు [illegible] కాపీ జడ్జిమెంటు రేపు యిస్తాం" అని వాయిదా వేశారు.

నిస్సారంగా అసిస్టెంట్ కు శిక్ష పడుతుందని అంతా భయపడుతున్నారు.

ఆ రోజే జడ్జిమెంట్.

"[illegible] నా [illegible]" [illegible] న్యాయమూర్తి.

"[illegible]" అని న్యాయవాది సహాయ [illegible] చెవిలో ఏదో చెప్పాడు. [illegible] మొహం [illegible] అయింది.

"అయ్యో! ఆ సంభాషణలు నేనే రాశాను" అని ఒప్పుకున్నాడు సహా[illegible]డు.

"మరి ప్రశ్నపత్రంలో పేరు శ్రీ శంకరం అని అన్నారే?"

"అది నా కలం పేరండి."

"అయితే, మీ కేసు డిస్మిస్ చేస్తున్నాం."

● [illegible] [illegible] ఫొటోలు పత్రికలో వేయటానికి ఒక పాత్రికేయుడు ఆమె యింటికి వెళ్ళాడు.

ఆమె [illegible] ఆహ్వానించి, కూర్చోబెట్టి, ఫొటోలన్నీ అతనికి యిచ్చింది తల్లి. వాటన్నిటిని పరిశీలనగా చూసి, ఆశ్చర్యపోయిన పాత్రికేయుడు—

"మంత్రిగారితో కలిసి వున్న ఫొటో ఒకటీ కనబడదేం?" అన్నాడు.

"[illegible] - ఎంత సేపూ మంత్రిగారి ముందర ఫొటోలు తీసేవాడు - [illegible] ఎవరెవరివో [illegible] ఎవరం పడలేదు"

"పర్వాలేదులెండి - మంత్రిగారి ఫొటోలు [illegible] — [illegible] నా దగ్గర [illegible] [illegible] శేఖరులు..." అని [illegible]

"ఆ [illegible] పత్రిక [illegible] రాయండి. [illegible] — [illegible]" అని హెచ్చరించింది తల్లి.

●●●

[illegible] ●



రేపు... రేపుని తల్చుకుని తృప్తిగా నవ్వుకున్నాడు రామనాథం. రేపు తన జీవితంలో ఎంతో ముఖ్యమైన సంతోషకరమైన రోజు. రేపట్నుంచీ తన కోరిక్లో కొన్నైనా తీర్చుకోగలడు. అనుమానం లేదు. అన్నిటి కంటె తనకు ఎక్కువ సంతోషాన్నిచ్చే కారణం తను రేపట్నుంచి ఎర్ర సిరాతో సంతకాలు చేయొచ్చు. వ్రాయవచ్చు. తను చిన్నప్పట్నుంచీ కోరుకుంటున్న కోరిక ఎర్రసిరాతో వ్రాయగల్గటం రేపట్నుంచీ తీరబోతోంది.

రేపు తప్పకుండా లక్ష్మిని, పిల్లలిద్దర్నీ తీసుకుని సినిమాకెళ్ళాలి. వెధవది, ఈ సంసారం గొడవల్లో పడి

లక్ష్మి. తమాకలిసి సినిమాకెళ్ళి ఎంత కాలమయింది. సంవత్సరం దాటి పోయిందేమో! ఇకనుంచీ వారా నికో సినిమా అన్నా కలిసి వెళ్ళాలి. ఇంత జీతం మరీ లెక్కపెట్టుకుని ఖర్చు పెట్టుకోనక్కరలేదు గదా? ఆఫీసరయ్యాడుగదా తను మరి. ఆఫీసర్... ఎర్రసిరాతో వ్రాయొచ్చు మళ్ళా ఎర్రసిరా గుర్తొచ్చింది రామ నాథానికి.

ఎర్రసిరా

ఎర్రసిరా అంటే భలే ఆసక్తి తనకు చిన్నప్పట్నుంచీ.

ఎర్రసిరా చిన్నప్పట్నుంచీ తనలో కల్గించిన భావాలన్నీ తనకు ఇంకా గుర్తే.

చిన్నప్పుడు, తను సెకండ్‌ఫారం చదివే [illegible]జుల్లో తనకు ఎర్రసిరా అంటే బాగా ఆసక్తి కలిగిం[illegible].

క్లాసులో తనొక్కడే ఎర్ర సిరాతో కాంపోజిషన్ [illegible] సు కెళ్ళాడు అది చూచి ముక్కచీవాట్లు పెట్టాడు తమ్ము[illegible]ష్టారు.

"వెధవా! నీవప్పుడే ఎర్ర సిరాతో వ్రాసేంత గొప్పవాడి వయ్యావురా! హెడ్మాష్టారు తప్పింఛేపేమే వ్రాయం ఎర్ర సిరా తోటి. దొంక్కలించేస్తాను జాగ్రత్త ఇలాంటి వేషాలేకావంటే!"

అప్పుడే తెలిసింది తనకు గొప్ప వాళ్ళు తప్ప ఇంకెవ్వరూ ఎర్ర సిరాతో వ్రాయగూడదని.

తర్వాత డిప్టీ కలెక్టరూ మొదలైన గొప్ప గొప్పవాళ్ళు వచ్చి నప్పుడు ఎర్రసిరాతోనే సంతకాలు చేయటం తను మరీ మరీ జాగ్రత్తగా గమనించాడు.


అప్పట్నుంచీ తన మనసులో ఆ కోరిక [illegible] నాటుకు పోయింది ఎలాగైనా [illegible] సిరాతో సంత కాలు చేసేంత గొప్ప ఆఫీసర్ కావాలని!

అది మొదలు ఎంత కష్టపడి చది వాడు తను [illegible] లు తెచ్చుకోటానికి! స్కూల్ మొత్తం మీదా, పీయూసీ బియ్యే కాలేజి మొత్తం మీదా [illegible]స్టు వచ్చాడు మరి!

ఎమ్. ఎ. చదివి ఐ. ఏ. ఎస్. కెళ్ళాలని తన కోరిక. తను బియ్యే పూర్తిచేసేసరికి ఆ కోరిక తన మన సులో బలంగా [illegible]కు నాటుకుని మహా వృక్షమై కూర్చుంది.

తను బి. ఏ. పూర్తి చేయగానే, తండ్రి పోవటం, కుటుంబ బాధ్యత లన్నీ నెత్తిన పడటంతో చదువు చాలించి ఉద్యోగం వెదుక్కోవలసి వచ్చింది. ప్చ! లేకపోతేనా తప్ప కుండా తను ఐ. ఏ. యస్. కెళ్ళే వాడు సెలక్టయ్యేవాడు.

అబ్బ! ఎన్ని కలలు కలలుగానే మిగిలిపోయాయి. ఆఫీసర్ కావల్సిన తను క్లర్కుగా ఉద్యోగంలో చేర



తలసివచ్చింది. అదీ, ఎంత కష్టపడి, ఎంతమందిని బ్రతిమాలితే వచ్చింది.

క్లర్కుగా చేరినా తనలో ఆఫీసర్ కావాలన్న కోర్కె ఏమాత్రం వదలలేదు. పట్టుదల తగ్గలేదు. ప్రైవేటుగా ఎమ్. ఏ. చదవాలని నిర్ణయించుకున్నాడు. తర్వాత మాత్రం తను ఎమ్. ఏ పూర్తి చేయడానికెన్నేళ్ళు పట్టింది. సరిగ్గా ఆరేళ్ళు!

ఎప్పుడూ ఏదో ఒక విషయం అడ్డొస్తూ ఉండేది మరి తన చదువుకి. తన పెళ్ళి, చెల్లెలి పెళ్ళి, తన పిల్లలు కలగటం ఎప్పుడూ ఏదో ఒక కుటుంబ వ్యవహారం అడ్డువస్తూనే ఉండేది గదా! ఎలాగైతేనేం చివరికి సాధించాడు.

తర్వాత ఈ ఆఫీసర్ ఉద్యోగం రావటానికి మాత్రం, రెండేళ్ళు పట్టింది. కొన్నే! ఎలాగైతేనే, ఎక్కడైతేనే, ఆఫీసర్ ఉద్యోగం వచ్చింది. తన చిరకాలవాంఛితం తీరబోతోంది. ఎర్ర సిరాతో సంతకాలు చెయ్యొచ్చు!

రేపే తను ఆఫీసర్‌గా ఛార్జి తీసుకోబోతున్నాడు.

రేపట్నుంచీ ఆఫీసుకి లేటయిపోతుందేమోనని ఆదరా బాదరా నాలుగు మెతుకులు నోట్లో వేసుకుంటూనే పరిగెత్తనక్కర్లేదన్న మాట!

సినిమాకెళ్ళాలంటే అబద్ధాలు చెప్పి పర్మిషన్ తీసుకోవాల్సిన అవసరం రావటానికి తనపై అధికారెవరూ ఇక్కడలేడు.

తనే మరొకరికి ఉద్యోగాలివ్వ గలడు. ఇతరులలాగా కాకుండా అనుమాత్రం తప్పకుండా మెరిట్ ప్రకారమే ఉద్యోగాలివ్వాలి. లంచాలను ఛస్తే అంగీకరించకూడదు.

తన క్రింది క్లర్కులూ మొదలైన వాళ్ళందరి ఎడల దయగా ఉండాలి. వాళ్ళను అనవసరంగా కసరుకో గూడదు. తన ఇదివరకటి ఆఫీసర్ లాగా! వారి వాళ్ళ బాధలు గూడా సానుభూతితో చూడాలి గదా! ఎర్ర సిరాతో ఇష్టం వచ్చినట్లు రిమార్కులు రాయకూడదు. వీలయినన్ని మంచి పనులు చెయ్యాలి.

రేపట్నుంచి తను ఎర్రసిరాతో సంతకాలు చెయ్యొచ్చు.

కలలు గంటూ హాయిగా నిద్ర పోయాడు రామనాథం

* * *

మామూలుగానే సూర్యోదయ మైంది. రామనాథానికి మాత్రం ఉదయంలో ఏదో ప్రత్యేకత ఉన్నట్ల నిపించింది

సాయంత్రం సినిమాకెళ్ళా లెడీగా ఉండమని ఇంట్లో చెప్పి వచ్చి! ముందే క్రీమ్‌గా తయారయి ఆఫీసు కెళ్ళాడు. ఛార్జి హేండోవర్ చేస్తూ పాత ఆఫీసర్ మిగతా వాళ్ళం దరికి రామనాథాన్ని పరిచయం చేసి వెళ్ళిపోయాడు.

ఆఫీస్ గదిలో కూర్చున్నాడు రామనాథం. ఫాన్ వేసుకున్నాడు ఆలోచిస్తున్నాడు. తను జాగ్రత్తగా పనిచెయ్యాలి, చేతిలోకి ఎర్రసిరా పెన్ను తీసుకుని ఒకసారి దాని వంక చూశాడు.

ఇంతలో ఫోన్ మ్రోగింది.

రిసీవర్ ఎత్తి చెవి దగ్గర పెట్టు కున్నాడు. హెడ్డాఫీసు నుంచి డైరె క్టర్ ట్రంక్ కాల్ చేస్తున్నాడు.

"హలో... అవునండి. నేను రామ నాథాన్నే మాట్లాడుతున్నాను."

"ఆఫీసంతా హేండోవర్ చేసి

ఉన్నారా...గుడ్. ఆ చూడండి ... నా కర్జెంటుగా ఎ. పి ఎమ్ ఫైలు కావాలి. అది ఇవ్వాళ పోస్టులో వాళ్ళు పంపించమని మీ ముందు ఆఫీసర్‌గారికి చెప్పాము. అది ఇవ్వాళే పోస్టు అయ్యేట్లుగా చూడండి..."

"ఓ. యస్ సార్... అలాగే..."

"... ఇవ్వాళ చూడండి ... మీ సెక్షన్‌లో అక్కౌంటెంట్ పోస్ట్ ఒకటి ఖాళీగా వుంది గదూ ... మీరే క్యాండిడేట్‌ని సెలక్ట్ చెయ్యాలి. ఇంటర్వ్యూ కార్డులు క్యాండిడేట్స్ అందరికీ పంపించడం పూర్తయిపోయింది. ఇంటర్వ్యూకు వచ్చే వాళ్ళలో రంగనాథరావని బి. కాం క్యాండిడేటు ఉంటాడు. అతను మన క్యాండిడేటు. అది కొంచెం చూడండి"

"అలాగేలెండి" నీరసం వచ్చేసింది రామనాథానికి ఆ మాట వినగానే.

"... మరో ముఖ్యమయిన విషయం. ఆ ద్రోణాపురం రోడ్డు కంట్రాక్టు ఉంది చూశారూ. అది ఎలాగయినా వరే కంట్రాక్టర్ వీరభద్రరావుగారికి వచ్చేట్లు చూడండి. ఏముంది. మీ చేతిలో పనేగా. అతను రెండు మూడు రోజుల్లో మిమ్మల్ని కలుసుకుంటాడులెండి."

విసుగ్గా ఫోన్ పెట్టేశాడు రామనాథం.

ఛ ఛ ... అప్పుడే వెధవ గొడవలు. నే నెంత నిజాయితీగా పనులు చేద్దామనుకుంటున్నానో అంత తీవ్రంగానూ తనతో అవినీతి పనులు చేయించేలా ఉన్నారే ఈ డైరెక్టర్. ముందా ఫైల్ సంగతి చూడాలి.

బెల్ నొక్కాడు.

"రంగారావుగార్ని రమ్మను."

రంగారావు ఈ లేదు. క్లర్క్ రామారావు వచ్చాడు.

"రంగారావుగారు శెలవులో ఉన్నారండి!"

"శెలవులో ఉన్నారా! ప్చ్! సరేలెండి. అతని రాక్‌లో ఎం. పి. యం. 1904 ఫైలుంటుంది. ఒకసారిలా పట్రండి."

... ...

"మీ కోసం ఎవరో వచ్చారు సార్."

"నా కోసమా? సరే లోపలికి రమ్మను.

ఎవరో వ్యక్తి లోపలికి వచ్చాడు. వయస్సు పాతికేళ్ళుంటాయి. బట్టలు పీదగా ఉన్నా శుభ్రంగా ఉన్నాయి. తెలివితేటలుట్టిపడుతున్న కళ్ళు. కళైన ముఖం. కొంచెం దీనంగా కనిపిస్తున్నాడు.

"నమస్కారం సార్" అన్నాడు చేతులు జోడించి.

"నమస్తే! కూర్చోండి. మీరు వచ్చిన పనేమిటో..."

"నా పేరు ప్రసాదరావండి. బి. కాం. యూనివర్శిటీ ఫస్ట్.

వచ్చాను. మీ ఆఫీస్‌లో ఉద్యోగానికి ఇంటర్వ్యూ వచ్చింది. కొంచెం ముందుగా మీ దర్శనం చేసుకుని నా కథ చెప్పుకుందామని వచ్చాను. మీ రెకమెండేషనుతో నాకీ ఉద్యోగం నాకిస్తే మా కుటుంబాన్నంతటినీ రక్షించిన వాళ్ళవుతారు సార్. యూనివర్శిటీ ఫస్ట్ గా రికమండేషన్లు లేక ఇంతవరకూ ఉద్యోగం రాలేదు. ఈ ఉద్యోగం కూడా రాకపోతే ఇక మా కుటుంబం వీధుల్లోనే ఉండవలసి వస్తుందిసార్..." చెప్పలేక చెప్పుకున్నట్లుగా చెప్పాడతను.

బాధగా మూలిగాడు రామనాథం. హృదయం ఒక స్థితిలో ఉండవలసినవాడు. యూనివర్శిటీ ఫస్ట్ క్లాస్... తను అర్హుడు. ఇప్పుడితనికి యేదో అబద్ధం చెప్పాలి ఖర్మ.

"చూడండీ! ఇంటర్వ్యూ బోర్డులో నేను ఒక మెంబర్ని మాత్రమే గదా! మొత్తం నా చేతిలో లేదు. మీ ఉద్యోగానికి ఏమైనా నా శాయశక్తులా ప్రయత్నిస్తాను. నా చేతనైనంత వరకు తప్పక సహాయం చేస్తాను. ఆల్‌రైట్... మీ రిక వెళ్ళొచ్చు..."

"థాంక్యూ సార్."

తల పట్టుకు కూర్చున్నాడు రామనాథం.

"సార్! ఇదిగోండి ఫైల్!"

ఫైల్ చూశాడు రామనాథం.

రంగారావు వ్రాసిన 'నోట్' ఎక్కడా కన్పించలేదు. అసలు నోట్ వ్రాయనే లేదు. యిప్పుడీ ఫైలంతా చూసి నోట్ వ్రాసి పంపించాలి కాబోలు. సర్లే! అయినా ఎప్పుడో యిచ్చిన ఫైలు మీద ఇంతవరకూ నోట్ వ్రాయకపోవటం ఏమిటి? ఇంకా ఒద్దమా ... లాభంలేదు. ఈ రంగారావు [illegible] కాన్ఫిడెన్షియల్లో 'బాడ్'గా రాయాల్సిందే

ఫైల్ ముందేసుకు కూర్చున్నాడు.

● ● ●

'సార్' సుబ్రహ్మణ్యం పిలిచాడు. సుబ్రహ్మణ్యం అతని ఆఫీసులో టైపిస్ట్.

'యస్' అన్నట్లు చూశాడు రామనాథం.

చేతులు నలుపుకుంటూ అన్నాడు సుబ్రహ్మణ్యం.

'మా అన్నయ్య 6-30 ట్రైనుకు వెళుతున్నాడండీ. స్టేషన్‌కు వెళ్ళాలి. కొంచెం పొద్దుగుంకుతోంది...

'ఆ లెటర్స్ అన్నీ టైప్ చేసేశారా?'

నసుగుతూ అన్నాడు సుబ్రహ్మణ్యం 'లేదండీ! రేపు మార్నింగ్ రాగానే చేస్తాను'

'సరే, ఆల్‌రైట్, వెళ్ళండి'

'థాంక్యూ సార్'

మళ్ళా ఫైల్ చూడటంలో మునిగిపోయాడు రామనాథం. ఇంతలో ఫోన్. విసుగ్గా ఫోనెత్తాడు.

'నేను ఫలానా మంత్రిగారి పి.ఎ.ని మాట్లాడుతున్నాను. నిన్ననే హైదరాబాద్ నుంచి వచ్చారు. మళ్ళా ఈ రాత్రి వెళ్ళిపోతున్నారు. వారు మీతో అర్జెంటుగా ఏదో మాట్లాడాలంటున్నారు. మీరు వెంటనే వచ్చేయండి. టి.బి.లో ఎదురు చూస్తుంటాం మీ కోసం.'

ఫోన్ పెట్టేశాడు మంత్రిగారి పి.ఎ.

అబ్బ. నాలుగౌతోంది. ఇక చాలు ఇవాలికి పని. అలా వెళ్ళి మంత్రిగార్ని చూసి, ఇంటికెళ్ళి పిక్చర్‌కెళితేగాని ఈ బోర్ తగ్గదు.

... ...

'రండి రండి మీరేనన్నమాట రామనాథంగారంటే. కూర్చోండి.. మీకు ఆర్డర్ వేస్తున్నప్పుడు నేను హైదరాబాద్‌లో అక్కడే ఉన్నానండి. ఆఫీస్ పని బాగా చేసుకుంటా...' గలగల నవ్వుతూ అన్నారు మంత్రిగారు.

'బాగానే వుందండీ' నవ్వుతూనే అన్నాడు రామనాథం.

'ఈయన రంగధామరావుగారని నా కుడిభుజం. ఇక్కడ పెద్ద కంట్రాక్టర్... ఇంతకీ అసలు విషయానికి వచ్చేద్దాం ... ఆ మరేం లేదు. ఆ [illegible]వరం రోడ్డు కంట్రాక్టు ఉంది చూశారూ. మీ చేతిలో

కదేనా... మనసుకి నచ్చేట్లు చూస్తుంది. గంగాధరరావుగారు చాలా మంచి వాళ్లెండి..."

రామనాథం నిరుత్తరుడయ్యాడు.

గంగాధరరావు నవ్వుకుంటూ లేచి మంత్రిగారి భుజం తట్టి, రామనాథానికి నమస్కరించి వెళ్ళిపోయాడు.

"ఏమిటలా ఉన్నారు. మరో చిన్న విషయం. మీ ఆఫీస్‌లో ఏదో పోస్టు ఖాళీగా వుందటగా. మా వాడొకడు బి. కాం. పాసయ్యాడు. అప్లై చేశాడు. కొంచెం మీతో చెప్పమని చంపుకు తింటున్నాడు. వాడి పేరు రామచంద్రరావు. గుర్తుంచుకోండి. నేనీ రాత్రే వెళ్ళిపోతున్నాను. మళ్ళా ఎప్పుడు కన్పిస్తానో తెలియదు. మర్చిపోకండి.

అలాగేనని నీరసంగా తల ఊపి బయటకు వచ్చేశాడు రామనాథం. వెధవ ఎగ్రసివ్ ఉద్యోగం. పాత ఉద్యోగమే హాయి. ఇలాంటి వెధవ పన్లు తన చేతిమీదుగా చెయ్యాల్సిన అవసరం వచ్చేదికాదు. కనీసం తృప్తిగా నిద్రన్నా పోయేవాడు. ఇలాంటి వెధవపన్లు చేస్తే తన కింక నిద్రపడుతుంది! మొదటి రోజే ఇలా అయితే ముందు ముందింకేమి చెయ్యాలో!

ఆలోచనల్లోపడి ఇల్లు చేరుకోవటం గమనించనే లేదు రామనాథం. ఒక్కసారి తల విదిలించుకుని లోపలికడుగుపెట్టాడు. పిల్లలిద్దరూ గంతులు వేసుకుంటూ చేతుల్లోవున్న ఆపిల్ పళ్ళు తింటున్నారు. నవ్వొచ్చింది రామనాథానికి. ఎగ్రసివ్ ఉద్యోగం రావటంతో హోదా అరటి పళ్ళనుంచి ఆపిల్ పళ్ళకు పెరిగిందన్నమాట.

"సినిమాకు రెడీయేనా" కాఫీ గ్లాసు నోట్లో పెట్టుకుంటూ అడిగాడు రామనాథం. రుచి మరోరకంగా ఉంది. అది కాఫీ కాదు హార్లిక్స్. "రాణీగారి హోదా పెరిగిందన్నమాట. కాఫీ మాని హార్లిక్స్ కొనేశారు" నవ్వుతూ అడిగాడు రామనాథం.

"అది సరేగాని మీకో విషయం చెప్పనా" చిరునవ్వుతో అంది లక్ష్మి.

"చెప్పు"

"ఇందాక, ఎవరో పెద్ద కంట్రాక్టరు రెడ్డిగారట. నేను వంటింట్లో పని చేసుకుంటున్నాను. రెండు పెద్ద బుట్టల నిండా పళ్ళూ, రెండు హార్లిక్స్ సీసాలూ తీసుకొచ్చి మనింట్లో పెట్టారు. నాకేమీ అర్థం కాలేదు. మీరు కొన్నారని, వద్దని చెప్పినా వినలేదు. మళ్ళా రేపు మీరున్నప్పుడు వస్తామన్నారు."

"ఊఁ!" హార్లిక్స్ గ్లాస్ క్రింద పెట్టేశాడు రామనాథం. హార్లిక్స్ అదోరకంగా తన్నుట్లన్పించింది.

"ఇంకో సంగతి మర్చిపోయానండి! మా పెద్దమ్మ మూడో కొడుకు

లేదండీ, మొన్నే ట్రెయిన్ పాస య్యాడు. వాడుత్తరం వ్రాశాడు.'

కానిమ్మన్నట్లు చూశాడు రామ నాధం. 'మీ ఆఫీసులో ఏదో పని వుందటగా ఇంటర్వ్యూకి రమ్మన్నాట్ట. మీకు చెప్పమని వ్రాశాడు. ఇదిగో ఆ ఉద్యోగం వాడికిస్తే అని రేపు ఉత్తరం వ్రాసేద్దామనుకుంటున్నాను.'

వెలవెలపోయింది రామ నాథానికి. విసుగ్గా అన్నాడు. "సరేలే మనం సినిమాకు వెళదాం పద."

ఇంతా కలిసి సినిమాహాలు చేరు కున్నారు. పూటరంగడు సినిమా జనం బాగా ఉన్నారు. భార్యాభర్త ల్లిద్దరికి ఒకచోట సీట్లు దొరికిస్తే టిక్కెట్లు తెచ్చాడు. రామనాథం.

ఒకచోట ఎవరో ఎరిగిన ముఖం తనను పలకరించినట్లుగా కన్ప డింది. తనకు చెప్పాలను కున్నాడు కాదూ. సుబ్బారావు కీ అనుమానం లేదు ... వాళ్ళ తమ్ముడు ట్రెయిన్‌కు పంపించమని బద్ధాం చెప్పి పర్మి షన్ తీసుకున్నది సినిమాకు రావ టానికన్నమాట. ఛఛ వెధవ ఋదు.

కోపం వచ్చేసింది రామనాథానికి

'ఆఫీస్ పని ఎగ్గొట్టానికన్నమాట ఈ ఎత్తు. కీళ్ళతో మంచిగా ఉండి లాభంలేదు. రేపు రాగానే ఆఫీసుకి కాఫీ డెనియల్లో ఎర్రసిరాతో వ్రాయాలి, అప్పుడుగాని బుద్ధి రాదు...' ●●●

పన్‌చాంగమ్

తిరకతి తిందడానికి ఓ నదు ఒక కోతి ... మక్కని లాక్కొని కొమ్మ ఎక్కి దద పోయింది. అచ్చుల మధ్య కోతి "నాకో" అంది. వెంట మొదటి కోతి "ఓ! ఇనామ్! రసాన్ని తిమ్మన బట్టికి" అని పొమ్మంది.

●


'బాటా'షాపు మేనేజరు నాకు పరిచయ మయ్యేడు ఆ మధ్య కనపడి "మాష్టారూ! బొత్తిగా రావడం మానేసే" అన్నాడు. నేను వెంటనే "ఏం కొనాలండీ, చెప్పుచ్చుకుంటారని భయపడి షాపుకి రాలేదు" అన్నాను.

●

ఆడవాళ్ళకు అగ్ని పెళ్ళాడు స్వాధీనుడు! అందుకే స్వాహా దేవి దగ్గరకు చాలా 'కంప్లె యింట్లు' వచ్చేవి. వాటన్నిటిని ఆమె వినపట్లు నటించి "ఏమిటే! మా ఆయన నిప్పులాంటి మనిషి" అని కసిరేది.

— జగ్గారావ్,

●□●



బదులు ఇచ్చి బిరుదు కొన్నాము

కథ

మాదిరెడ్డి సులోచన


నిజంగా కొన్నిసార్లు మనవారి మనస్తత్వము చూస్తే నవ్వాలా ఏడ్వాలా అనిపిస్తుంది. చిత్రమైన ప్రవృత్తులు. నౌక్యం గాని వల్కము కాని అంటే అది లేదు. డిగ్రీలకు డిగ్రీలు సంపాదించి, ఉద్యోగరీత్యా విదేశాలకు వచ్చినవారు. విశాల సముద్రము దాటినా, మనసు సంకుచితత్వము వదలలేదు.

మేము ఇథియోపియాకు వచ్చిన మూడు నెలలకు అనుకుంటాను, ఒక భారతీయ సోదరుడు అత్యంత ఆదరముతో మా యింటికి వచ్చారు.

"ఏమండీ; ఆఖరు సోర్స్‌గా మీ దగ్గర కొచ్చాను. మూడు వందల డాలర్లు కావాలి. మళ్ళీ రెండు నెలల్లో తిరిగి యిస్తాను." అని జాలిగా అడిగాడు. నిజంగా మా దగ్గర అంత డబ్బు లేదు. క్రొత్తగా వచ్చాము. ఎన్నో వస్తువులు కొనాలి. ఆ మాటే చెప్పాము.

"అయితే కారు మరెవరికో అమ్మేయమంటాను. భారతీయులు నిలకడలేని వారు అంటారు. మన రెపుటేషన్ పాడవుతుంది." అంటూ బాధగా ముఖము పెట్టారు. మా వారు భారతీయుల మంచితనానికి తానే ప్రతినిధి అయినట్టు ఫీలయ్యారేమో, లోపలికి వచ్చారు.

"పోని ఆ మూడు వందలు యిచ్చేయి. ప్రిజిడైర్ లేకుంటే



మనము తచ్చిపోము. అతనికి ప్రిస్టేజ్ క్వెశ్చన్. లోపల మాటి పోయినా, మాట్లాడక తీసిఇచ్చాను. అతను యెంతో యిదిగా కృతజ్ఞత చూపుతూ వెళ్లిపోయాడు. ఇక్కడ రాను, రాను తెలిసిందేమిటంటే జంతు విభాగములా, భారతీయు లంతా విభాగింప బడినారు

ఆంధ్రులు ఉదహారణ కొక్కటుగా ఉన్నారు. ఇదంతా తెలిసి మన దేశం పారిపోదామా అనిపింపింది.

ఒకరోజు బజార్లో ఒకతను కని పించి ఒంకరగా నవ్వాడు.

"వంద డాలర్లు బదులిస్తారా? ... అలా చూస్తారేం మూడెని వందలు యిస్తారటకద. మాకు యెంతోచ్చిన మిగులదు." అతని కేదో జవాబు చెప్పాము. రెండవరోజు మరొకతను వచ్చి "మీరు శేరుగారయ్యాకుట కదా! మా కలుతె యింటికి రెమి టెన్స్ పంపడానికి డబ్బు మిగు లదు."

"పోనిద్దురూ. ఇంత దూరం వచ్చి గడ్డి కరవటానికా" అనరి భార్యంది. గడ్డి యెవరు కరుస్తున్నారో అర్థం కా లేదు. "మీారు వియ్యం కొంటారా?" ఒకరడిగితే, మీారు కూరగాయలు తింటారా అని మరొ కరు. నాకేం అర్థం కాలేదు. మా వారికో తమిళ స్నేహితుడున్నాడు. అతను చెప్పేవన్ని వచ్చి అబద్ధాలని తెలిసినా; మా వారు నవ్వుతూ, ఓపి

తగా కోతలు వింటారు. అందుకే ఆయనకి మా వారంటే యెక్కువలేని ప్రేమ, గౌరవము. అతను ఒకరోజు వచ్చి మా వారిపై విరుచుకు పడ్డాడు. 'నీ కెన్నిసార్లు చెప్పాము! ఇక్కడ దొరుకునా బజారులలో తిరిగితే, ఫస్టున జీతము రాకముందే మా జీతమంతా ఖర్చు అయింది. మేము నెలకు కోడిగ్రుడ్లే వందలాలల్లో తింటాము. వెయ్యి ఖర్చు అవుతుంది అని చెప్పలేవూ? యెంత వచ్చినా, మా వాడి చిరుతిండ్లకే సరిపోదని కొయ్యలేవూ.'

'నీ గోల ఏమిటయ్యా! కొయ్య కాళ్ళకి, సొరకాయలు బీరకాయలు అవలు లేక. సంగతేమిటో చెప్పు' విసుక్కున్నారు ఈయన.

'అదిగో, నీ శాంతము చూస్తే మండిపోతుంది. ఫలానా వాళ్ళ అతనికి ఎక్కువ తీసుకున్నారు? మా దగ్గర లేకనే మేము లేదన్నామా? అతని స్వభావం మంచిదికాదు. అందరి దగ్గర తీసుకుని, ఈ వెధవల కెక్కడి నుండి వస్తుంది డబ్బు? తింటారా పెడతారా అని నిన్న అందరితో చెబుతున్నాడు. నీ కన్న వినీ వారివలె తప్పు అలా చేయుటమే తెలుసు. ఒకే పూట తిండి తింటారుట...'

'అసలు అతిగా నేవరా. తింటామో, లేదో మా ఆరోగ్యాలు చూస్తే తెలియదూ! అందరు అను



కునే మాటకు ఏమి బాధ్యుడినా? నెమ్మదిగా అడిగారు మా వారు.

'వర్రె మువ్వలా నెమ్మదిగా ఉంటావనే అలా అంటారు. నేనే అయితేనా ఫైర్ చేసేవాడిని.'

'వహా చేశావులే. వాళ్ళు ఏం చేయగలరు. ఇంట్లో తిండికి, కటకటలాడుతూ, బయట బార్లో కూర్చొని అందరు చూడాలని బ్లాక్ అండ్ వైట్ విస్కీ త్రాగగలరు. పోనిద్దూ.'

'నన్నే పోనివ్వమంటా వేమిటో! అతని మాటలు నీకు ఆమోదమేనన్నమాట!'

'ఇలాంటి విషయాలు ఆమోదకరంగా ఉంటాయా? ఒకందుకు బాధగా ఉంది, విద్యావంతులు, విచక్షణా జ్ఞానము కలవారని పేరు గాంచిన పెద్ద మనుష్యులు చిన్న పిల్లలా మాట్లాడటము. నా కొచ్చిన

కష్టంలేదు. వారే యెప్పుడూ అశాంతితో బాధ పడుతారు" మా వారి మాటలు వారి స్నేహితు నికి నచ్చినట్టున్నాయి. ఆయన వెళ్లి పోయాడు.

"అవసరాలు కట్టిపెట్టి, పోనీకదా అవి యిచ్చేంతవరకు కదా, ఆయన యిచ్చే బిందు! వెళ్ళి తలిపె య్యండి."

"దులపడము తెలిసే. ఆ తరు వాత కథ యింకా రసవంతముగా నడుస్తుంది."

"మీరన్నింటికి యిలాగే అంటారు. మీ స్థలంలో నేనే గనక ఉంటేనా..."

"ఉం... ఏం చేసేదానవు? వారి అజ్ఞానానికి ఓ నవ్వు నవ్వి ఊరుకునే దానను. హైదరాబాద్ ఉండా [illegible] ఉదిద్రవళ [illegible] దే [illegible] తెలిసి [illegible] వృదే మంచి [illegible] యానా. "ఛాయా దే[illegible]..." అని బిందు [illegible] యిచ్చారు. యెదమ [illegible] ండే [illegible] కదళ్ళు..." ఆయన [illegible] దగానే మూడు సంవ త్సరాలకిం [illegible] జరిన విషయము నా కళ్ళ [illegible] మెదిలింది. యెవరో పిలువటముతో ఆయన బయటికి వెళ్లారు.

2

ఇం[illegible] [illegible]రి [illegible] రు యింతింత [illegible]యా. అన్నట్టు అద్దెకుండి దిమగువచ్చి వారి పోరు భరించలేక మా యిల్లు కట్టడం పూర్తి కాక మునువే గృహప్రవేశం చేశాము. ఆజా భజంత్రీలు ఏం లేవు. ఇంటి వారి సాధింపు నుండి తప్పించు కుంటే చాలనుకున్నాము. ఓ [illegible] వారు రఘూనుల [illegible], చెల్లి పిళ్ళ బిందె శ్రీ వెంకటేశ్వరస్వామి [illegible]టుకు తీసుకొ[illegible], గృహప్రవేశము చేశాము. పూజా ద్రవ్యాలతో మా వా[illegible] [illegible] కొ[illegible]కాయకొట్టి మామిడి [illegible] మ్మలు [illegible] పూర్తి ముగిం చాము. లాత్రి సా[illegible], అమ్మా పిల్లలు వచ్చా[illegible] సా[illegible] నన్ని వరం డాలో [illegible]డే [illegible] వెళ్ళిపోయాము. ఆ రాత్రి బంధువులంతా [illegible]ళ్ళ.

"[illegible] [illegible] బాప్పండడు దొడ్డి స్నానాలు [illegible] లేవు. ఈ సామానులు [illegible] [illegible] సర్దుకుంటావే. తల్లీ" అమ్మ [illegible] [illegible] ది

"[illegible] లే[illegible] [illegible]జి... అంటారే" అన్నాను. [illegible]మా [illegible] వండి, తిన్నాము [illegible] వాళ్ళు వెళ్లి పో[illegible] బా[illegible] పాసిక్ బిల్డింగ్ మెటీరియల్‌తో [illegible] [illegible]దు[illegible]న్నాడు. నా[illegible] [illegible] ను యిల్లు సర్దు తున్నాను.

"అమ్మా... తల్లీ... [illegible] పేరేమిటో అమ్మా[illegible]" [illegible] [illegible]మైన పిలుపు వి[illegible]వి[illegible] యెవరా అని తలెత్తి చూశాను [illegible]. పొట్టిగా ధవళ వస్త్రధారిణి అయిన ఓ బామ్మ



గారు నిల్చున్నారు ఎవరో తెలియక పోయినా పెద్దామె కాబట్టి నమస్కరించాను "చాలులే ..ఏం వినయము. ... క్షణము! తెల్లవారు ఝాము న రిక్షా ...గుతుంటే చూచాను. ఆ ...డో అమ్మాయెవరూ చెల్లెలా, లక్ష్మి, స...వు ల్లే ఉన్నారు. ... వ్వ... చూడగానే కడుపు ...డిపోయింది." తలపై ముసుగు సరించుకుంటూ అన్నది.

"అయితే రోజా ...మ్మగార్ని చూస్తూ ఉండండి పొ...కి... బియ్యం మగ్గు...తాయి" దూరం...నీటి హా... కడుతున్న పావయ్య వెక్కిరించాడు.

"ఆ బియ్యము ...గ డానికి ఉండి తస్తే కదా! బియ్యము బంగారము అయిపోయాయి. తల్లీ ఏ పేరేమిటున్నావ్?" ...ప్పాను.

"ఎంత ...ందుగా ఉందమ్మా పేరు. మా మనుమరాలు పిల్లకేం పేరో పెట్టిందమ్మా, గీతో, రాతో నటు నాకు నోరు తిరిగి చావదు." అలాగే నాకు తెలియని తన బంధువులనంతా పరిచయము చేసుంది. పని బోలెడుందేయన్న బాధ ...వంక పీకుతుంది బామ్మ దేవాంతకురాలే! నా భావము పసిగట్టింది.

"పాపము సామానన్నీ బయట పడి ఉన్నాయి. సర్దుకో. వస్తానమ్మా." ఆవిడ వెళ్ళిపోయింది ప్రొద్దున్నే, నా పనికి సరిపోయింది. పిల్లవాడు అలసి పడుకున్నాడు. బియ్యము కడిగి స్టౌమీద పెట్టాను.

"అమ్మాయ్ ఏం చేస్తున్నావ్?" ప్రొద్దుకి బామ్మగారు వచ్చారు.

"వంట చేస్తున్నానండి."

"అన్నమేనా, లేక నార పీచు లాంటి వెధవ గోధుమ రొట్టెలా! బ్లాకులో కిలో రెండు రూపాయలంటున్నారు బియ్యము ధర కాస్త గట్టిగా తీసుకొంచమ్మా."

"మాకా బాధలేదండి. మాకు పండుతాయి." నిజంగా ఆ క్షణము గొప్పకోసమే చెప్పుకోవచ్చు.

"అలాగా అమ్మాయ్..." రహస్యం మాట్లాడినట్లు చెప్పింది. "అబ్బాయి ఎటో వెళ్ళాడు తిరిగి రాలేదు. సల్లకి బంధువులు వచ్చారు? కొట్లు తెలిసి చావవు. ఓ నాల్గు గొట్టాలు బియ్యముంటే యిద్దూ. ఇలాంటి బడుల్కు, మధ్యతరగతి

కుటుంబీకులకు అతి సహజము. ఒకో సారి అగ్గిపుల్లలు కూడా వరాలి దగ్గర పుచ్చుకుంటాము వెంటనే డబ్బాతీసి బిస్కెం యిచ్చాను.

'రేపు వాళ్ళంతా భోజనాని ఉంటే యిస్తుంది, మరో వాళ్ళు గొడ్డాలు పొయ్యమ్మా' అలాగే చేశాను.

"ఇలా ఇంటిముందు రాస్తూ, రవ్వలు కొత్త వదిలి వస్తావా?" అమె కొత్త చీర్ల బ్రోక్కెంది వరకు తీసివేంది ఇచ్చాము.

"పొద్దుట ఇంత చీకటిలో లక్ష్మి దేవన్న … వస్తారని చెప్పిందే బామ్మగారు. ఇప్పుడు దానికి తప్పించవద్దాకే" అన్నాడే బయటి నుండి వచ్చిన మా వారు అడిగారు.

"పెద్దామె ఏదో మాట వరుస కన్నది ఎదురూ" చీరకాయలు తగుకూ కూర్చున్నాను.

"వదినగారూ… వదినగారూ…" పిలుస్తూ, నా మరదళ్ళు అని లేచాము. వరండాలో ఒక స్త్రీ నిలబడి ఉన్నది. పెట్టు వాలిన గుప్పు … ది

… ప్రక్కయింటిలో ఉంటూ ఉంది. మా వారు రాలేదు. యింటి … రెండు రూపాయలుంటే యిద్దరూ ఉదయాన్నే యిస్తాము కొత్త వారిని అడగాలంటే ఏదోగా అనిపించింది. అయినా ముఖము చూస్తే అందరి లాంటి వారు కాదనిపించింది. … బాబూ, ఇక్కడే నా యెంత … నిలబడ్డాను … లేదే తీరిక, … లేక ఎంత … రెండు రూపాయలు ఇచ్చి పంపి నాను. ఇలాంటి ఆడువారాలు ఎవరి … కాని మర్నాటి నుండి నా పని ఇరకాటములో పడింది.

"అమ్మాయ్, ఇంటి పెండా … లేచి … గుప్పిత కాఫీ పొడుమిస్తావ్" అని బామ్మ గారు, "వదినగారూ! నా సింక పంచదార ఇవ్వండి పిల్లడికి ఉదయం … మనగా పంపితే యింకా రాలేదు. బజారు నుండి" నా మరదలుగారి మాట.

"అమ్మాయ్ ఈ హైద్రాబాద్‌లో వీధుల పేర్లు తెలిసి … తల్లి సైదాబాదా, బాగా అక్కడ బంధువులను చూపుండ లేకుండ వెళ్ళాలి. … రూపాయలుంటే యివ్వమ్మా"

"మా వారెప్పుడో … జేబులో … పిల్లడికి ఫీజు కట్టు లేదని … నుండి … రూపాయి … పెట్టుక్కుండి వదినగారూ" "కాసింత పెరుగు, రెండు బంగాళా దుంపలు యివ్వు. మా వారందరికి … రెండు … కాఫీ పొడుమివ్వాలి కదూ, … తల్లి…"

"వదినగారూ! మా వాళ్ళ బంధువులు వచ్చారు. … లేక … అన్నట్టు … కదూ!"

"అమ్మాయ్ ఇస్త్రీకు …

యిద్దూ. మా వాడికి చెప్పి నాల్గు రోజులు అయింది."

